
# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | గురువారం 24 ఏప్రిల్, 2025 | సంపుటి : 04 / సంచిక : 81/ పేజీలు : 8 / వెల : రూ.5/-

కుల్గాం జిల్లాలో ఉగ్రవాదులు, భద్రతా దళాల మధ్య ఎన్‌కౌంటర్!



## పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్రం

# సంచలన నిర్ణయాలు..

**వీసాలు రద్దు, సింధూ జలాలు కట్!**

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి సంబంధించి ప్రధాని మోదీ ప్రభుత్వం ఒక పెద్ద నిర్ణయాన్ని ప్రకటించింది. భద్రతపై భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశం తర్వాత, విదేశాంగ కార్యదర్శి మిస్రి మాట్లాడుతూ, పాకిస్తాన్‌తో సింధు జల ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు చెప్పారు. అలాగే అట్టారి చెక్ పోస్ట్ మూసివేయాలని నిర్ణయించారన్నారు.

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి సంబంధించి ప్రధానమంత్రి నివాసంలో భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్, ఎన్ఎస్ఏ అజిత్ దోవల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ కూడా పాల్గొన్నారని అధికారులు తెలిపారు. ఈ సమావేశం తర్వాత పాకిస్తాన్‌తో సింధు జల ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. అట్టారి చెక్ పోస్ట్‌ను వెంటనే మూసివేయాలని భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ నిర్ణయించింది. పహల్గామ్ ఉగ్రవాద దాడి గురించి ప్రధానమంత్రి ..2వ పేజీలో



తెదేపా నేత వీరయ్య చౌదరి భౌతిక కాయానికి సీఎం చంద్రబాబు నివాళులు..నిన్న హత్యకు గురైన తెదేపా నేత, మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి భౌతికకాయానికి సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి.. వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఒంగోలులో తెదేపా నేత వీరయ్య చౌదరి మంగళవారం హత్యకు గురైన విషయం తెలిసిందే. దీంతో నాగులుప్పలపాడు మండలంలోని అమ్మనబ్రోలుకు చేరుకున్న సీఎం చంద్రబాబు.. వీరయ్య చౌదరి అంత్యక్రియల్లో పాల్గొనున్నారు. సీఎం వెంట మంత్రులు అనిత, ఆనం, డోలా, ఎంపీ మాగుంట, పలువురు ఎమ్మెల్యేలు ఉన్నారు.

పార్టీ కుటుంబ పెద్దగా నేనున్నా.. అధైర్యపడొద్దు.. వీరయ్య చౌదరి కుటుంబానికి అండగా ఉంటాం. ఆదుకుంటాం. మా కుటుంబ సభ్యుల మాదిరిగానే చూసుకుంటాం. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దు. పార్టీ కుటుంబ పెద్దగా నేనున్నా. మీకు అండగా ఉంటాను. ఇలాంటి దుర్మార్గులు, నేర రాజకీయాలు చేసేవారిని తుదముట్టించేంత వరకు ఈ పోరాటం ఆగదు. రాష్ట్రంలో గత ఐదేళ్లు చూశాం. నేర చరిత్రకు మళ్లీ ఒకసారి శ్రీకారం చుట్టే పరిస్థితి కనిపించింది. హత్యలు చేయడం నీచమైన, దుర్మార్గమైన చర్య. ఈ హత్యోదంతాన్ని ఛేదించే వరకు పోలీస్ వ్యవస్థ నిద్రపోదు. నిందితుల్ని పట్టుకుంటాం. శిక్షిస్తాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## 53 చోట్ల కత్తిపోట్లు.. ఆ కిరాతకుల్ని..

# వదిలిపెట్టం

**తెదేపా నేత వీరయ్య చౌదరి భౌతిక కాయానికి సీఎం చంద్రబాబు నివాళులు**

- దిల్లీలో ఉండగా తెలిసింది.. గొప్ప నేతను కోల్పోవడం బాధాకరం
- ఈ ఘటనపై అన్ని కోణాల్లో ముమ్మర దర్యాప్తు జరుగుతోంది.. 12 బృందాలు ఏర్పాటు
- హత్య చేసింది స్థానికులా.. కిరాయి గూండాలా.. దర్యాప్తు చేస్తున్నారు..
- తెదేపా ప్రభుత్వ హయాంలో హింసకు తావులేదు
- ఈ దుర్మార్గానికి పాల్పడిన వారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదు
- రాష్ట్రంలో ఇలాంటి ఘోరమైన వ్యక్తులు కూడా ఉన్నారా? అనిపిస్తోంది
- వీరయ్య చౌదరి మంచి నాయకుడు.. సమర్థమంతమైన వ్యక్తి...
- వ్యక్తిగత కక్షలా..ఆర్థిక వ్యవహారాలా? రాజకీయంగా ఎదుగుదల తట్టుకోలేక చేశారా?
- నిందితుల్ని పట్టుకొని శిక్షించే దాకా వదలం..
- పార్టీ కుటుంబ పెద్దగా నేనున్నా.. అధైర్యపడొద్దు.. : సీఎం చంద్రబాబు

2లో

**ఒంగోలు:** తెదేపా నేత వీరయ్య చౌదరి హత్యోదంతంపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నాగులుప్పలపాడు మండలంలోని అమ్మనబ్రోలుకు వెళ్లిన ముఖ్యమంత్రి.. వీరయ్య చౌదరి భౌతిక కాయానికి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యుల్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటనపై అన్ని కోణాల్లో ముమ్మర దర్యాప్తు జరుగుతోందని, 12 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హత్య చేసింది స్థానికులా.. కిరాయి గూండాలా.. దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. తెదేపా ప్రభుత్వ హయాంలో హింసకు తావులేదన్నారు. ఈ దుర్మార్గానికి పాల్పడిన వారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.

**దిల్లీలో ఉండగా తెలిసింది.. గొప్ప నేతను కోల్పోవడం బాధాకరం..** "నేను దిల్లీలో ఉన్నప్పుడు ఈ వార్త తెలిసింది. వెంటనే ఎస్పీతో మాట్లాడాను. ఈ హత్య జరిగిన విధానం చూస్తే.. కరడుగట్టిన నేరస్థులు సైతం చేయని రీతిలో ఉంది. భౌతికకాయంపై 53 చోట్ల కత్తిపోట్లు ఉన్నాయి. ఇది చూసిన తర్వాత రాష్ట్రంలో ఇలాంటి ఘోరమైన వ్యక్తులు కూడా ఉన్నారా? అనిపిస్తోంది. వీరయ్య చౌదరి మంచి నాయకుడు. సమర్థమంతమైన వ్యక్తి. యువగళం సందర్భంలో 100 రోజుల పాటు లోకేశ్‌తో తిరిగారు. అమరావతి రైతుల పాదయాత్ర సమయంలో అండగా నిలబడ్డారు. పార్టీకి ఒక సమర్థమైన వ్యక్తిగా పనిచేశారు. ఈ మండలంలో 10వేల ఓట్లు మెజార్టీ సాధించే పరిస్థితులో ఉన్నాడంటే ఎంత మంచి నాయకుడో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి మంచి నేతను



నిందితుల్ని పట్టుకొని శిక్షించే దాకా వదలం... వీరయ్య చౌదరి భార్య, కుమారుడితో మాట్లాడుతుంటే.. అసలు వాళ్లకు ఏమీ తెలియదు. ఆయన మిత్రులు, బంధువులతో, డ్రైవర్‌తో మాట్లాడాను. ఈ ఘటన జరిగినప్పుడు ఆఫీస్‌లో ఆయనతో పాటు ఉన్న వ్యక్తినీ మెడపై కత్తి పెట్టి బెదిరించారు. ఎవరూ గుర్తు పట్టకుండా నిందితులు ముసుగు వేసుకొని ఈ కిరాతకానికి ఒడిగట్టారు. ఏది ఏమైనా నిందితుల్ని పట్టుకొని శిక్షించి.. వీరయ్య చౌదరి ఆత్మకు శాంతి కలిగేలా చేస్తాం. ఈ ఘటనకు సంబంధించి ఏ సమాచారం ఉన్నా ఇవ్వండి. ఎవరినీ వదిలిపెట్టం. దొరికే వరకూ గాలిస్తాం. నిందితుల్ని పట్టుకొనే వరకు దర్యాప్తు కొనసాగుతుంది.

## పహల్గాం ఉగ్రదాడి.. తీవ్రంగా...

# కలచివేస్తోంది

**ఈ దాడిలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి**

**పహల్గాంలో జరిగిన దారుణమైన దాడి తీవ్రంగా కలచివేస్తోంది**

పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి తనను తీవ్రంగా కలచివేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. ఈ దాడిలో మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ జనసేన పార్టీ రెండు తెలుగు రాష్ట్రాల్లో మూడురోజులు సంతాప దినాలు పాటించనున్నట్లు తెలిపారు. "పహల్గాంలో జరిగిన దారుణమైన దాడి తీవ్రంగా కలచివేస్తోంది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. వారి గౌరవార్థం జనసేన పార్టీ తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు సంతాప దినాలను పాటిస్తుంది. మా పార్టీ జెండాను అవనతం చేస్తున్నాం. ఈ క్లిష్ట సమయంలో దృఢంగా ఉందాం. మన భారత ..2లో..

- వారి గౌరవార్థం జనసేన పార్టీ తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు సంతాప దినాలను పాటిస్తుంది
- మా పార్టీ జెండాను అవనతం చేస్తున్నాం
- ఈ క్లిష్ట సమయంలో దృఢంగా ఉందాం
- మన భారత ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నం చేయలేదు
- ఇలాంటి దారుణాలు మరోసారి జరగకుండా చూడాలి
- మన సాయుధ దళాలపై నాకు పూర్తి నమ్మకం ఉంది
- సమష్టిగా మనం దీన్ని అధిగమిద్దాం.. కలిసి కట్టుగా ఉందాం
- ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్




## ఉగ్రవాదం, హింసతో లక్ష్యాలేమీ

# సాధించలేరు

**ఉగ్రవాద చర్యలు సమాజంపై మాయని మచ్చ**

- ఉగ్రవాదం, హింస ద్వారా లక్ష్యాలేమీ సాధించలేరని చరిత్ర చెప్తోంది
- ఈ దారుణమైన చర్యకు బాధ్యులైన వారిపై కఠినంగా వ్యవహరించాలి
- ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం మద్దతు ఉంటుంది
- ప్రాణాలు కోల్పోయిన తెలుగువారు చంద్రమౌళి, మధుసూదన్‌కు సీఎం సంతాపం
- వారి కుటుంబాలకు జరిగిన నష్టాన్ని భరించే శక్తి పొందాలి : సీఎం చంద్రబాబు



**అమరావతి :** ఉగ్రవాద చర్యలు సమాజంపై మాయని మచ్చ అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఉగ్రవాదం, హింస ద్వారా లక్ష్యాలేమీ సాధించలేరని చరిత్ర చెప్తోందని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో సీఎం 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. ఈ దారుణమైన చర్యకు బాధ్యులైన వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన తెలుగువారు చంద్రమౌళి, మధుసూదన్‌కు సీఎం సంతాపం ప్రకటించారు. వారి కుటుంబాలకు జరిగిన నష్టాన్ని భరించే శక్తి పొందాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొంటూ చంద్రబాబు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# కశ్మీర్ నరకంగా మారుతుంది..

### పహల్గామ్ ఉగ్రదాడి ఘటనపై సల్మాన్ ఖాన్, ప్రియాంక చోప్రా..

**పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని సినీతారలు ఖండిస్తున్నారు. ఈ ఘటనపై ఇప్పటికే బాలీవుడ్, టాలీవుడ్ సినీప్రముఖులు స్పందించారు. తాజాగా బీటౌన్ స్టార్ సల్మాన్ ఖాన్ సైతం రియాక్ట్ అయ్యారు. ఒకప్పుడు భూతల స్వర్గంలా ఉన్న కశ్మీర్ ఇప్పుడు నరకంగా మారుతోందని అన్నారు. ఈ ఘటనపై తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.**

జమ్మూ కశ్మీర్?లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి యావత్ దేశాన్ని కలవరపరిచింది. ఈ ఘటనలో అమాయకులైన పర్యాటకులు 27 మంది మరణించారు. భూలోక స్వర్గం లాంటి కాశ్మీర్‌ను చూడటానికి వెళ్లిన పర్యాటకులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారు. అప్పటివరకు పర్యాటకులతో ఆహ్లాదంగా కనిపించిన ఆ అందమైన ప్రాంతం ఒక్కసారిగా భీకరంగా మారిపోయింది. తమ ఆత్మీయులను కోల్పోయి చాలా మంది తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. ఈ ఉగ్రదాడి ఘటనపై సినీతారలు స్పందిస్తున్నారు. ఈ ఘటనపై అక్షయ్ కుమార్, షారుఖ్ ఖాన్, మెగాస్టార్ చిరంజీవి, ఎన్టీఆర్, మహేష్ బాబు, రామ్ చరణ్ వంటి తారలు స్పందించగా.. తాజాగా సల్మాన్ ఖాన్



తన సంతాపాన్ని వ్యక్తం చేసారు. ""కశ్మీర్ భూమిపై స్వర్గం లాంటిది. కానీ ఇప్పుడు అది నరకంగా మారుతుంది. అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకున్నారు. చనిపోయిన వారి కుటుంబాల కోసం నా హృదయం తల్లడిల్లుతుంది. ఒక అమాయకుడిని చంపడం అంటే మొత్తం ప్రపంచాన్ని చంపినట్లే " అంటూ తన ట్విట్టర్ ఖాతాలో రాసుకోచ్చారు సల్మాన్ ఖాన్. సల్మాన్ ఖాన్ మాత్రమే కాదు, షారుక్ ఖాన్, కియారా అద్వానీ, యష్, అనుపమ్ ఖేర్, కంగనా రనౌత్, రష్మిక మందన్న, అనుష్క శర్మ సైతం సోషల్ మీడియాలో పోస్టులు చేశారు. తాజాగా గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా సైతం స్పందించింది. ప్రియాంక చోప్రా తన ఇన్ స్టాలో "పహల్గామ్ దాడి వార్త విని చాలా బాధపడ్డాను. ఇది అత్యంత నీచమైన చర్య" అంటూ రాసుకొచ్చింది. ప్రస్తుతం ప్రియాంక చోప్రా ఐక్యరాజ్యసమితి బాలల నిధి (UNICEF)కి గ్లోబల్ అంబాసిడర్‌గా కూడా ఉన్నారు.

## 53 చోట్ల కత్తిపోట్లు.. ఆ కిరాతకుల్ని వదిలిపెట్టం

**(మొదటిపేజీ తరువాయి)** కోల్పోవడం బాధాకరం. వీరయ్య చౌదరి హత్యకు కారణాల్ని పరిశీలిస్తున్నాం. వ్యక్తిగత కక్షలా.. ఆర్థిక వ్యవహారాలా? రాజకీయంగా ఎదుగుదల తట్టుకోలేక చేశారా? అనే కోణంలో దర్యాప్తు జరుగుతోంది.

**సమాచారం తెలిస్తే.. సమాచారం ఇవ్వండి**

విభేదాలు వచ్చినప్పుడు హత్యలు చేయడం రాక్షస మనస్తత్వం. రాష్ట్రంలో ఇలాంటి ఘోరాలు జరగడాన్ని జీర్ణించుకోలేకపోతున్నా. నేర రాజకీయాలు చేసేవారిని ఉపేక్షించం. ఈ ఘటనలో నిందితుల గురించి తెలిస్తే టోల్‌ఫ్రీ నంబర్ 9121104784కు చెప్పాలని కార్యకర్తలు, సామాన్య ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిని నూటికి నూరు శాతం పట్టుకొని శిక్షిస్తాం. హత్యా రాజకీయాలు చేసే వ్యక్తులు, హత్యలు చేసే వ్యక్తులకు ఒకటే హెచ్చరిస్తున్నా.. ఇలాంటి తప్పుడు పనులు చేసిన మీరు కూడా చివరకు కాలగర్భంలో కలిసిపోతారని గుర్తుంచుకోండి.

## పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్రం సంచలన నిర్ణయాలు..

**(మొదటిపేజీ తరువాయి)** నరేంద్ర మోడీ నేతృత్వంలోని భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీకి వివరంగా వివరించినట్లు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. ఆ తర్వాత అనేక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. పహల్గామ్ దాడిలో 25 మంది భారతీయులు, ఒక నేపాలీ పౌరుడు మరణించారు. ఇంకా చాలా మంది గాయపడ్డారని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. ఈ దాడిని సీసీఎస్ తీవ్రంగా ఖండించింది. బాధితుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ అండగా నిలవాలని నిర్ణయించింది. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు ఆయన అన్నారు. ఉగ్రవాదం పట్ల ఎలాంటి సహనాన్ని ప్రదర్శించకూడదని సీసీఎస్ నిర్ణయించిందన్నారు.

## హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డి పిటిషన్

**హైదరాబాద్:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసు కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. గతేడాది ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై భాజపా నేత కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావా వేశారు. భాజపాకు పరువు నష్టం కలిగేలా రేవంత్ రెడ్డి మాట్లాడారంటూ ఫిర్యాదు చేశారు. కాసం పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు.. విచారణలో భాగంగా సాక్షుల వాంగ్మూలం నమోదు చేసింది. భాజపా మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో చెప్పారని కాసం తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రసంగం ఆడియో, వీడియో క్లిప్పింగ్‌లను సైతం కాసం కోర్టుకు సమర్పించారు. దీంతో విచారణలో ఉన్న ఈ కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణ చేపట్టవద్దని, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అలాగే, కోర్టు హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.

## పహల్గాం ఉగ్రదాడి.. తీవ్రంగా కలచివేస్తోంది

**(మొదటిపేజీ తరువాయి)** ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నం చేయలేదు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది. ఇలాంటి దారుణాలు మరోసారి జరగకుండా చూడాలి. మన సాయుధ దళాలపై నాకు పూర్తి నమ్మకం ఉంది. సమష్టిగా మనం దీన్ని అధిగమిద్దాం.. కలిసి కట్టుగా ఉందాం" అని పవన్ పోస్ట్ చేశారు. ఉగ్రదాడిని ఖండిస్తూ మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో పార్టీ జెండాను అవనతం చేశారు.

## ఇకపై అక్కడే బతుకమ్మ ఉత్సవాలు..

**అభివృద్ధి పనులను ప్రారంభించిన హైడ్రా కమిషనర్!**

**వచ్చే ఏడాది నుంచి బతుకమ్మకుంటలోనే బతుకమ్మ ఉత్సవాలు జరుగుతాయని, వచ్చే బతుకమ్మ ఉత్సవాల నాటికి బతుకమ్మ కుంటను సిద్ధం చేస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. కోర్టు తీర్పుతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులకు ఉన్న అడ్డంకి తొలిగిపోవడంతో బుధవారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను ప్రారంభించారు.**




బాగ్ అంబర్‌పేట్‌లోని స్థానికుల సమక్షంలో ప్రత్యేక పూజలు చేసి బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను ప్రారంభించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే బతుకమ్మ ఉత్సవాల నాటికి బతుకమ్మ కుంటను సిద్ధం చేస్తామని స్పష్టం చేశారు. బతుకమ్మ కుంటకు సంబంధించిన వివాదం కోర్టులో పరిష్కారమయ్యిందన్నారు. యుద్ధ ప్రాతిపదికన ఈ చెరువు పునరుద్ధరణ, అభివృద్ధి, సుందరీకరణ పనులు జరగాలని అధికారులను ఆదేశించారు. ఈ చెరువును పునరుద్ధరిస్తే పరిసరాలన్నీ ఆహ్లాదకరంగా మారుతాయని ఆయన అన్నారు. పనులకు సహకరించాలని స్థానికులను కోరారు. అభివృద్ధి పనులకు పూర్తి సహకారం అందిస్తామని స్థానికులు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు హామీ ఇచ్చారు.

# అద్భుతం చేసిన హైదరాబాద్ డాక్టర్లు..

### రోగి సొంత కిడ్నీని శరీరంలో మరో చోట అమర్చి..

**ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) ఆస్పత్రి డాక్టర్లు అసాధారణ శస్త్రచికిత్స చేసి, పశ్చిమబెంగాల్‌కు చెందిన వృద్ధుడి ప్రాణం నిలిపారు. అతడి సొంత కిడ్నీనే శరీరంలో ఒకచోటు నుంచి మరోచోటుకు మార్చడంతోపాటు... పూర్తిగా పాడైపోయిన మూత్రనాళం స్థానంలో అపెండిక్స్ ఉపయోగించి అతడి కిడ్నీల పనితీరును సాధారణ స్థితికి తీసుకొచ్చారు.**

ఆస్పత్రికి వచ్చిన వృద్ధుడికి 2023లో వేరేచోట కిడ్నీల్లో రాళ్లు తీయడానికి మామూలు ఆపరేషన్ చేశారు. ఆ తర్వాత అతడి మూత్రనాళాలు పూర్తిగా పూడుకుపోయాయి. దాంతో క్రియాటినైన్ ప్రమాదకర స్థాయిలో పెరిగిపోయి.. విపరీతమైన నొప్పి, తరచు జ్వరంతో ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడింది. కిడ్నీలు రెండూ పాడైపోవడంతో తాత్కాలికంగా అతడికి ట్యూబులు (నెఫ్రోస్టమీలు) అమర్చి బయటి నుంచి యూరిన్ పంపేవారు. పలు రాష్ట్రాలు తిరిగినా ఏ హాస్పిటల్ చేర్చుకోకపోవడంతో చివరకు హైదరాబాద్ వచ్చారు. పూర్తి స్థాయి పరీక్షలు చేసిన తర్వాత.. అతడి మూత్రనాళాలు చాలావరకు పూడుకుపోయినట్లు నిర్ధారించారు. ఇది చాలా అరుదైన.. సమస్యాత్మ పరిస్థితి అని ఓ అవగాహనకు వచ్చారు. కుడివైపు కిడ్నీ కోసం డాక్టర్లు ముందుగా అతడి సొంత అపెండిక్స్ తీసుకుని, పూడుకుపోయిన మూత్రనాళానికి బదులు దాన్ని అమర్చారు. అపెండిక్స్ కూడా మూత్రనాళం పరిమాణంలోనే ఉంటుంది. రోబోటిక్ ఆపరేషన్‌తో దీన్ని మార్చారు. ఇది చాలా అరుదుగా చేసే చికిత్స. దీన్ని అపెండిక్స్ ఇంటర్‌పొజిషన్ అంటారు. "మూత్రనాళం బాగా పూడిపోఉయినప్పుడు దాన్ని బాగుచేయడానికి ఇది అత్యంత సృజనాత్మకమైన, మినిమల్లీ ఇన్వేజివ్ పద్ధతి. సాధారణంగా ఇలా చేయరు. కానీ ఈ రోగి కేసులో ఇదే సరైన పరిష్కారం" అని ఏఐఎన్‌యూలోని సీనియర్ కన్సల్టెంట్ రోబోటిక్ సర్జన్,యూరాలజిస్ట్ డాక్టర్





సయ్యద్ మహ్మద్ గౌస్ తెలిపారు. ఈ చికిత్స అనంతరం అతడి కుడి కిడ్నీ బాగుపడింది. దాంతో బయట అమర్చిన ట్యూబులను తీసేశారు.

**సొంత కిడ్నీ మార్పిడి ఇలా..** రెండు నెలల తర్వాత అతడి ఎడమవైపు కిడ్నీ ఇంకా అలాగే ఉంది. అపెండిక్స్ కుడివైపే ఉంటుంది కాబట్టి రెండోవైపు పేగులను తీసి అమర్చవచ్చు. కానీ, అందులో ఈ వృద్ధుడికి సమస్యలు ఉండడంతో అత్యంత అరుదైన పరిష్కారాన్ని డాక్టర్లు ఎంచుకున్నారు. అదే.. సొంత కిడ్నీనే మార్చడం. ఈ సంక్లిష్టమైన చికిత్సలో.. రోగి ఎడమ కిడ్నీని రక్తనాళాలతో కలిపి తీశారు. తర్వాత దాన్ని కొంత కింది భాగంలో అమర్చారు. తద్వారా పాడైన మూత్రనాళాన్ని బైపాస్ చేసి, బాగున్న భాగంలోంచి మూత్రం వెళ్లేలా చేశారు. "సొంత కిడ్నీ మార్పిడి అనేది చాలా పెద్ద ఆస్పత్రుల్లోనే చేస్తారు. ఇది చిట్టచివరి పరిష్కారం. చాలా కచ్చితత్వంతో చేయాల్సిన శస్త్రచికిత్స. అతడి శరీరంలోనే అతడి కిడ్నీకి వేరే ఇల్లు ఇచ్చాం" అని కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ విజయ్ మద్దూరి తెలిపారు. ఇప్పుడా బెంగాలీ వృద్ధుడు పూర్తి సాధారణ స్థితికి చేరుకున్నారు. కిడ్నీలు బాగా పనిచేస్తున్నాయి, క్రియాటినైన్ స్థాయి సాధారణంగా ఉంది. నొప్పి, ఇతర సమస్యలూ తగ్గిపోయాయి. "ఈ కేసు వైద్యపరంగా ఓ సరికొత్త విజయం. రెండు కిడ్నీలను కాపాడేందుకు రెండు విభిన్న రకాల, అత్యాధునిక శస్త్రచికిత్సలు చేశాం. ఒకదాంట్లో అపెండిక్స్‌ను ఉపయోగించగా, మరోదాంట్లో సొంత కిడ్నీనే మార్చారు. ఇప్పటివరకు ప్రపంచంలో ఇలా చేసినవాటిలో విజయవంతం అయినవే చాలా తక్కువ" అని ఏఐఎన్‌యూ ఆస్పత్రి ఎండీ డాక్టర్ సి.మల్లికార్జున తెలిపారు. ఈ శస్త్రచికిత్సల్లో డాక్టర్ తైఫ్ బెండెగెరి కూడా పాల్గొన్నారు. రెసిడెంట్ వైద్యులు డాక్టర్ కార్తీక్, డాక్టర్ ఆసిత్ సాయపడ్డారు.

## రాజమండ్రి సెంట్రల్ జైలు టు గుంటూరుకు గోరంట్ల..

**రాజమండ్రి :** వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి గుంటూరు పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. నేడు, రేపు రెండు రోజుల పాటు గోరంట్లను పోలీసులు విచారించనున్నారు. 23, 24 తేదీల్లో రెండు రోజుల పాటు పోలీసు కస్టడీకి గుంటూరు కోర్టు అనుమతిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈరోజు ఉదయం రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న మాజీ ఎంపీ గుంటూరు పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. పోలీసుల వాహనాలను అడ్డగించి, పోలీసుల అదుపులో ఉన్న చేబ్రోలు కిరణ్‌పై దాడికి గోరంట్ల మాధవ్ యత్నించారు. దీంతో ఆయనను ఈనెల 10న నగరంపాలెం పోలీసులు అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. ఈకేసుకు సంబంధించి విచారించేందుకు గోరంట్లను రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి గుంటూరుకు తరలించారు. గోరంట్ల మాధవ్‌తో మరో ఐదుగురిని ఎస్కార్ట్ వాహనంలో గుంటూరు పోలీసులు తీసుకెళ్లారు. కాగా.. టీడీపీ కార్యకర్త చేబ్రోల్ కిరణ్‌పై దాడి యత్నించిన కేసులో గోరంట్ల మాధవ్‌తో పాటు మరో ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. రెండు రోజుల పాటు వీరిని విచారించనున్నారు పోలీసులు. విచారణ అనంతరం వీరిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించనున్నారు. కాగా.. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ భారతిపై టీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ ఇటీవల వీడియో విడుదల చేసిన విషయం తెలిసిందే. దీనిపై టీడీపీ అధిష్టానం సీరియస్ అయ్యింది. కిరణ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని పోలీసులను ఆదేశించింది. ఈ క్రమంలో కిరణ్‌ను అరెస్ట్ చేసి తీసుకొస్తున్న సమయంలో పోలీసు వాహనాన్ని మాజీ ఎంపీ అడ్డుకున్నారు. పోలీసుల ఎదుటే కిరణ్‌పై దాడి చేసేందుకు యత్నించారు. దీంతో వెంటనే అడ్డుకున్న పోలీసులు గోరంట్లను అరెస్ట్ చేశారు. ఆపై కోర్టులో హాజరుపర్చగా.. ఆయనకు రిమాండ్ విధించింది కోర్టు. ఈ క్రమంలో గోరంట్లను రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు పోలీసులు. ఈ కేసులో విచారించేందుకు గోరంట్లను కస్టడీకి ఇవ్వాల్సిందిగా పోలీసులు గుంటూరు కోర్టులో పిటిషన్ వేయగా.. అందుకు న్యాయస్థానం అంగీకరించింది. గోరంట్లను రెండు రోజుల పాటు విచారించేందుకు అనుమతించింది. కోర్టు ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం గోరంట్ల మాధవ్‌ను రాజమండ్రి సెంట్రల్ జైలులో పోలీసులు అదుపులోకి తీసుకుని గుంటూరుకు తరలించారు.

## కుల్గాం జిల్లాలో ఉగ్రవాదులు, భద్రతా దళాల మధ్య ఎన్‌కౌంటర్!

**దక్షిణ కాశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలోని టాంగ్‌మార్గ్ ప్రాంతంలో బుధవారం ఉగ్రవాదులు, భద్రతా దళాల మధ్య ఎన్‌కౌంటర్ మొదలయింది. టాంగ్‌మార్గ్‌లో పోలీసులు, సైన్యం జాయింట్ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించినట్లు సమాచారం. అనుమానిత ప్రదేశం వైపు దళాల బృందం చేరుకున్నప్పుడు, దాక్కున్న ఉగ్రవాదులు దళాలపై కాల్పులు జరిపారు. దీంతో కౌంటర్‌గా బలగాలు కాల్పులు జరుపుతున్నాయి.**

జమ్మూకశ్మీర్లోని పహల్గాంలో ఉగ్ర దాడికి ప్రతీకారం తీర్చుకోవడానికి భద్రతా దళాలు వేటను ముమ్మరం చేశాయి. దక్షిణ కాశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలోని టాంగ్‌మార్గ్ ప్రాంతంలో భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ జరుగుతుందని అధికారులు



తెలిపారు. టాంగ్‌మార్గ్ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నట్లు నిర్దిష్ట సమాచారం అందడంతో భద్రతా దళాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయని ఒక అధికారి తెలిపారు. అనుమానిత ప్రదేశాన్ని భద్రతా దళాల చుట్టుముట్టడంతో.. లోపల దాక్కున్న ఉగ్రవాదులు దళాలపై కాల్పులు జరిపారు. దీనికి ప్రతిగా ఎదురుకాల్పులు జరిగాయి. ప్రస్తుతం ఇరు వర్గాల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయని అధికారులు చెబుతున్నారు. పహల్గామ్‌లో పర్యాటకుల బృందంపై ఉగ్రవాదులు కాల్పులు జరిపి 26 మంది పౌరులను చంపి, అనేక మందిని గాయపరిచిన ఒక రోజు తర్వాత ఈ ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ జరిగింది.

**పహల్గామ్ ఉగ్రదాడి వెనుక హైబ్రిడ్ టెర్రరిజం...** పహల్గామ్ ఉగ్రదాడిలో పాకిస్తాన్ ప్రమేయం స్పష్టంగా బయటపడింది. అమాయక పౌరులను కాల్చి చంపింది పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులే.. అంతేకాదు వాళ్లకు ఆదేశాలు కూడా పాకిస్తాన్ నుంచే వచ్చాయి.. హైబ్రిడ్ టెర్రరిస్టులతో పాకిస్తాన్ ఈ ఘాతుకానికి పాల్పడింది. లష్కర్ స్లీపర్‌సెల్ TRF పహల్గామ్‌లో నరమేథం సృష్టించింది. 2024లో ఆర్మీ క్యాంప్‌పై దాడి చేసిన ఉగ్రవాదుల బ్యాచే పహల్గామ్‌లో టూరిస్టులను ఊచకోత కోసింది. ఆ దాడి తరువాత సైలెంట్ ఉన్న ముష్కర మూక పహల్గామ్‌లో పంజా విసిరింది. హైబ్రిడ్ టెర్రర్ బ్యాచ్‌లో సభ్యులపై నిఘా వర్గాల దగ్గర కచ్చితమైన సమాచారం లేదు. టార్గెట్‌ను ఫినిష్ చేసిన తరువాత ఈ బ్యాచ్ చాలా కాలం సైలెంట్‌గా ఉంటుంది. టీమ్ సభ్యులు విడిపోయి మళ్లీ కలుస్తారు.. ఉగ్రవాద కార్యకలాపాలకు దూరంగా ఉంటారు.. తరువాత పాకిస్తాన్ నుంచి ఆదేశాలు రాగానే మళ్లీ దాడులు మొదలుపెడుతారు. పహల్గామ్‌లో ఇదే జరిగింది. పూంచ్‌లో దాడికి పాల్పడ్డ TRF గ్రూపుకు పాక్ ఆర్మీ రిటైర్డ్ జవాన్ ఆసిఫ్ లీడ్ చేశాడు. ఈ గ్యాంగ్‌కు పాకిస్తాన్‌లో ఉన్న లష్కరే డిప్యూటీ చీఫ్‌గా వ్యవహరిస్తున్న సైఫుల్లా నుంచి ఎప్పటికప్పుడు ఆదేశాలు వస్తున్నాయి. పహల్గామ్ దాడి కోసం కరాచీ,ముజఫరాబాద్‌లో వార్ రూమ్‌ను ఏర్పాటు చేశాడు సైఫుల్లా.. పాకిస్తాన్ నుంచి ముష్కరమూకకు ఎప్పటికప్పుడు ఆదేశాలు అందుతున్నట్టు పహల్గామ్ దాడి జరిగిన ప్రదేశం నుంచి NIA డిజిటెల్ ఎవిడెన్స్‌ను సంపాదించింది. కశ్మీర్ పండిట్ల ఊచకోత వెనుక కూడా హైబ్రిడ్ టెర్రరిస్టుల హస్తమే బయటపడింది.

### సినిమాలపై పవన్ కల్యాణ్ సంచలన నిర్ణయం.. ఆ మూవీ విడుదలయ్యాకే...

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాజకీయాల్లో బిజీబిజీగా గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన చేస్తున్న సినిమాలన్ని వాయిదాల మీద వాయుదాల పడుతున్నాయి. సినిమాల్లో పవన్ కల్యాణ్ నటించాల్సిన పాత్రలు మాత్రమే బ్యాలన్స్ ఉండడంతో ఆయన డేట్స్ కోసం నిర్మాతలు ఎదురుచూస్తున్నారు. ఆయన ఎప్పుడు ఫ్రీ అవుతారో.. ఎప్పుడు వచ్చి షూటింగ్ పూర్తి చేస్తారో అని ఎదురు చూస్తున్నారు. అయితే తాజాగా తాను చేయబోయే సినిమా నిర్మాతలు ఏఎం రత్నం, మైత్రీ మూవీ మేకర్స్, డీవీవీ దానయ్యతో పవన్ కల్యాణ్ సమావేశం అయ్యారు. వీలైనంత త్వరగా పెండింగ్‌లో ఉన్న సినిమాల షూటింగ్ పూర్తి చేస్తానని నిర్మాతలకు పవన్ కల్యాణ్ చెప్పినట్టు తెలుస్తోంది. అయితే పవన్ కల్యాణ్ మొదటగా హరిహర వీరమల్లు షూటింగ్ పూర్తి చేయనున్నట్టు తెలుస్తోంది. త్వరగా షూటింగ్ పూర్తి చేసే వచ్చే నెలలో రిలీజ్ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్టు సమాచారం. అయితే ఈ హరిహర వీరమల్లు సినిమా కరోనా ముందు మొదలు కాగా ఇప్పటి వరకు చాలా సార్లు వాయిదా పడుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో ఫస్ట్ ఈ సినిమాను పూర్తి చేసి మిగతా సినిమాల షూటింగ్ స్టార్ట్ చేయాలని పవన్ ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఇదే కాకుండా పవన్ ఇంకా రెండు సినిమాల షూటింగ్ పూర్తి చేయాల్సి ఉంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో వస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్‌తో పాటు, ఓజీ సినిమా షూటింగ్ కూడా పవన్ పూర్తి చేయాల్సి ఉంది. కాబట్టి వారికి కూడా జులై నుంచి డేట్స్ ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. అయితే ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా తర్వాత ఆయన సినిమాలకు గుడ్‌బై చెప్పే అవకాశం ఉంది.

# మండలంలో మెరిసిన ఆణిముత్యం

**మండల టాపర్ గా ఎఫ్ఆర్ హై స్కూల్ విద్యార్థి**

**దేవనకొండ ఏప్రిల్ 23సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండల టాపర్ గా ఎఫ్ఆర్ హై స్కూల్ విద్యార్థి బందారిఅఖిల మండల



టాపర్ నిలిచారని ఎఫ్ ఆర్ హై స్కూల్ కరస్పాండెంట్ పి.రఘునాథ్ సూర్య న్యూస్ ప్రతినిధికి తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మా విద్యార్థి 556/600 మార్కులు సాధించడం జరిగిందనివారు అన్నారు.అలాగే పదవ తరగతి ఫలితాలలో సత్తా చాటిన విద్యార్థులకు మండల ప్రజలు విద్యార్థిని అభినందించారు. ప్రతి ఒక్క విద్యార్థి, విద్యార్థులు మరింత ఉన్నత చదువులు చదివి మండలానికి మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు.

### కెవిఎస్ రెడీమేడ్ సర్పంచ్ సంయుక్త ఆహ్వానం మేరకు విచ్చేసిన

# టిడిపి ఇంచార్జ్ రూపానంద రెడ్డి

**రైల్వే కోడూరు ఏప్రిల్ 23 సూర్య న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలోని ఎస్వీఎస్ రెడీమేడ్ ప్రొప్రైటర్ కారుమంచి సంయుక్త ఆహ్వానం మేరకు రైల్వేకోడ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ ముక్కారూపానంద రెడ్డి రెడీమేడ్ షాప్ కు విచ్చేసి రెడీమేడ్ షాప్ ని పరిశీలించి ఆర్థిక స్థితిగతులను గు రించి అడిగి తెలు సుకున్నారు అనం తరం మాజీ మిలిటరీ సైనికు డు వెంకటసుబ్బ య్య చేసిన సమా జ సేవ పలు అంశాలను గు రించి రూపానంద రెడ్డి అడిగి తెలుసుకుని జ్ఞాపకం చేసుకున్నారు .ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి,నాగేంద్ర జనసేన నాయకులు చంద్ర, వెంకటేష్, పగడాల బ్రదర్స్ మంగంపేట సీనియర్ నాయకులు తల్లం రమణారెడ్డి, తాతంశెట్టి ప్రసాద్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సంయుక్త కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### గత ప్రభుత్వంలోని అన్ని స్కాములను

# ఒక్కొక్కటిగా వెలికి తీస్తాం

**ఆరోగ్యానికి వ్యాయామం అవసరం**

**ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న కూటమి ప్రభుత్వం**

**పెనుకొండ పట్టణంలో ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ**






**పెనుకొండ ఏప్రిల్ 23 సూర్య న్యూస్** పట్టణంలోని జూనియర్ కళాశాల నందు రూ.10లక్షలతో ఏర్పాటు చేసి న ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన మంత్రి సవితమ్మ,ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేటి సమాజంలో ఈ ఉరుకుల పరుగుల జీవితంలో శరీర ధాడుర్యం లేక అనేక అనారోగ్య సమస్యలకు గురైవుతున్నారు.ఆరోగ్యానికి వ్యాయామం అవసరం అని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆర్యోగ్యంకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.త్వరలో మరికొన్ని చోట్ల ఇలాంటి జిమ్ లు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.మంచి ఆహ్లాదకరమైన వాతావరణం లో జిమ్ ఏర్పాటు చేస్తుండడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వం లోని అన్ని స్కాములను ఒక్కొక్కటిగా వెలికి తీస్తామని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప, మున్సిపల్ కమిషనర్ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కర్మ ఫలితం ఎవర్నీ వదలదు..!

**పి.ఎస్.ఆర్ నన్ను భయపెట్టాలని చూశాడు.**

**లిక్కర్ స్కామ్ లో సూత్రధారుల అరెస్టులు తథ్యం..ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**

**మాచర్ల ఏప్రిల్ 23 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాం లో పాత్రధారులనే కాదు, సూత్రధారుల అరెస్టులు కూడా తథ్యం అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి



బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. లిక్కర్ దోచుకున్న ప్రజల సొమ్మును తిరిగి కక్కించి, చట్ట ప్రకారం చర్యలకు కూటమి ప్రభుత్వం వెనకాడదని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాం ను తలదన్నేలా గత ప్రభుత్వ హయాంలో లిక్కర్ స్కీంలో స్కాం జరిగిందని ఆరోపించారు. కల్తీ మద్యం తయారు చేయించి అనేక మంది ప్రజల చావుకు కారకులైన వారిని కటకటాలకు పంపి.., చట్టం కఠినంగా శిక్షిస్తోంది చెప్పారు. వాటాల పంపకంలోనే తేడాలు వచ్చి ఒక్కొక్కటిగా వారు చేసిన అక్రమాలు, అరాచకాలు బయటకొస్తున్నాయని విమర్శించారు. వైయస్సార్ హయాంలో చేసిన అవినీతికి ఆనాటి ఐఏఎస్ అధికారులు జైలు బాట పడితే.., తనయుడు చేసిన అవినీతి అక్రమాలకు ఐపీఎస్ లు జైలు బాట పట్టాల్సిన దుస్థితి నెలకొందని ఆరోపించారు. గత ప్రభుత్వ హయంలో అన్నీ తానై ప్రతిపక్షాలను అణగదొక్కేందుకు తెరచాటు ప్రయత్నాలు చేసినా పీఎస్ఆర్ ఆంజనేయులు.. గతంలో తనను కూడా బెదిరించాలని ఎమ్మెల్యే జూలకంటి అన్నారు. సీఐడీ అరెస్ట్ చేసి ఆంజనేయులును పోలీసులు తమదైన శైలిలో విచారిస్తే.., నివ్వెరబోయే అనేక విషయాలు వెలుగులోకి వస్తాయని చెప్పారు. సస్పెండ్ అయినప్పటికీ పోలీసు శాఖలో తనకున్న పరిచయాలను ఉపయోగించుకుని.. తనకు అనుకూలంగా మల్చుకుని, అవినీతి అధికారులను, వైసీపీ నాయకులను కాపాడేందుకు వ్యూహరచనలు చేస్తున్నాడని ఆరోపించారు. గత ప్రభుత్వ పాలనలో జరిగిన అనేక అక్రమాలకు, దౌర్జన్యాలకు తెరచాటు వ్యూహ కర్త పీఎస్ఆరే అని ఆరోపించారు.

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే

# కఠిన చర్యలు తీసుకుంటాం

**: రూరల్ సి ఐ.వెంకట రమణ**



**తొండూరు ఏప్రిల్ 23సూర్య న్యూస్:** శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని పులివెందుల రూరల్ సీఐ, వెంకట రమణ, పేర్కొన్నారు. బుధవారం తెల్లవారుజామున తొండూరు మండలం ఇనగలూరు గ్రామంలో డీఎస్పీ మురళి నాయక్ ఆదేశాలతో పోలీస్ నాకాబంది, కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రూరల్ సిఐ' వెంకటరమణ, హాజరై ఆయన మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు చేసిన, ప్రజలను భయ, భ్రాంతులకు గురిచేసిన కఠిన చర్యలు తీసుకుంటామని రౌడీ' షీటర్లకు,కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొండూరు ఎస్సై, గణ మద్దిలేటి, మరి కొంతమంది, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# సోలం వారి కుంటలో మట్టి దొంగలు..!

**మీడియా ముసుగులో మట్టి అక్రమ రవాణా**

**లక్షలు గడుస్తున్న అధికారుల మౌనం..అక్రమ మట్టితోలకాలలో అధికారుల వాటా ఎంత...?**

**మహబూబాబాద్ ఏప్రిల్ 23 సూర్య న్యూస్:** బయ్యారం మండలంలో గత కొన్ని రోజులుగా కొంతమంది మీడియా ముసుగు వేసుకొని జెసిబిల సహయంతో సొంత ట్రాక్టర్లతో ఇదేచ్ఛగా మట్టి,ఇసుక దందా కొనసాగిస్తున్నారు. అక్రమ మట్టి తోవ్వకాల పై ప్రశ్నించే వారిపైనే దాడులకు ఉసిగొలుపుతూ గత కొన్ని రోజులుగా స్థానికులలో భయభ్రాంతులను సృష్టిస్తూ మాకు అడ్డు ఎవరూ లేరు మమ్ములను ప్రశ్నించే వారు లేరు.అధికారుల అండదండలు మాకు పుష్కళంగా ఉన్నాయని ఆరోపణలు ఉన్నాయి. అధికారుల అండతోనే ఈ తతంగం అంత జరుగుతుందా అని మండలంలోని ప్రజలు స్థానికులు చర్చని అంశంగా మారింది.వివరాల్లోకి వెళితే మండలంలోని బయ్యారం రెవిన్యూ పరిధిలో సోలెంవారికుంటలో గత కొన్ని రోజులుగా మట్టిని ట్రాక్టర్ల సహాయంతో తరలిస్తూ గృహం వినియోగదారులకు,రియల్ ఎస్టేట్ వ్యాపారుల స్థలాలకు అక్రమంగా మట్టి విక్రయాలను కొనసాగిస్తూ లక్షల గడుస్తున్నారు.ఇదంతా అధికారులకు తెలిసిన జరుగుతున్న వారి మీద చర్యలు తీసుకుంటే మా మీదికి ఏమైనా ఇబ్బంది కలుగుతుందేమో అని భయపడుతున్నారేమోనని ప్రజలు చేర్చించుకుంటున్నారు.కొంత మంది మీడియాను





అడ్డుపెట్టుకొని మట్టినీ అక్రమంగా తరలిస్తున్న అధికారులు చూసి చూడనట్లు ఉండటంపై పలువురు పలు రకాలుగా చర్చిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి మట్టి దొంగలను కట్టడి చేసిమట్టి తౌలకాలకు ఉపయోగించిన వాహనాలను సీజ్ చేసి ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా చూడాలని అధికారులను పలువురు స్థానికులు కోరుకుంటున్నారు.ఇలాంటి మట్టి, ఇసుక అక్రమార్కులకు కొంతమంది అధికారుల అందదండలు ఉంటాడంతో ఈ అక్రమార్కులు యాదేచ్ఛగా జెసిబిలతో తవ్వకాలు చేస్తున్నారు.దీనిపై మండల తహసీల్దార్ బి.విజయ ను వివరణ కోరగా మండలంలో ఎవరికీ ఎలాంటి మట్టి తౌలకాలకు అనుమతులు ఎవరికి ఇవ్వలేదని, ఎవరైనా అక్రమంగా మట్టి తరలిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే మాకు తెలపాలని కోరారు.మట్టి అక్రమార్కులు ఎంతటివారైన మా దృష్టికి తెస్తే వారెవరైనా ఉపేక్షించేది లేదని వారిపై రెవెన్యూ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

### నారాయణ పాఠశాల ముందు పి డి ఎస్ యూ

# విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా

**హిందూపురం ఏప్రిల్ 23సూర్య న్యూస్:** స్థానిక పట్టణం లోని నారాయణ పాఠశాల ముందు బుధవారం పి డి ఎస్ యూ విద్యార్థులు ధర్నాకార్యక్రమం నిర్వహించడం




జరిగింది.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రచారాలు అడ్మిషన్లు నిర్వహిస్తున్న నారాయణ పాఠశాల యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలి పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి పేర్కొన్నారు.ఈ సందర్భంగా పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రచారాలు అడ్మిషన్లు నిర్వహిస్తున్న నారాయణ పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించకుండా ఈ సంవత్సరం ఏకంగా పదివేల రూపాయలు ఫీజులు పెంచి తల్లితండ్రుల పైన బారం మోపుతున్నారన్నారు. విద్యార్థులకు కనీస క్రీడా మైదానం కూడా లేకుండా వేలకు వేల ఫీజులు వసూలు చేస్తున్నారు దానితోపాటు ఈ పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులు యూనిఫామ్ మరియు ఇతర సమగ్రి ఇక్కడే కొనాలని నిబంధన పెట్టి మరి తల్లిదండ్రు దగ్గర నుంచి,ఐదువేల నుండి 12 వేల వరకు ఫీజులు ఈ రూపంలో డబ్బులు వసూలు చేసుకుంటున్నారు ఈ రకంగా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యను వ్యాపారం చేస్తు చేస్తున్న నారాయణ పాఠశాల పైన విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నారు లేనిపక్షంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా కార్యదర్శి బాబావలి పి డి ఎస్ యూ జిల్లా సహాయ కార్యదర్శి నందిష్ పి డి ఎస్ యూ నాయకులు నాగేంద్ర,మహేష్, బాలాజీ,మోహిత్, మనోజ్, జనార్ధన్, సురేష్,నాగేంద్ర,రాజ, షాహిద్, పాల్గొన్నారు.


# పది ఫలితాల్లో మెరిసిన విద్యార్థులు

**మండల టాపర్ గా శాంతినికేతన్ విద్యార్థి**

**మహానంది ఏప్రిల్ 23 సూర్య న్యూస్** పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు సత్తా చాటారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. మహానంది









మండలంలో 463 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 311మంది ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య బుధవారం పేర్కొన్నారు. గాజులపల్లి గ్రామంలోని శాంతినికేతన్ పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో మండల టాపర్ గా ఆతీయ తబస్సుమ్ అనే విద్యార్థిని 572 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచింది. అలాగే శివరామకృష్ణ పాఠశాలలో ఏ .అరుణ్ 558, జిల్లా పరిషత్ పాఠశాలలో ఎం .లక్ష్మీదేవి 556, క్రీస్తు జ్యోతి పాఠశాలలో కె .సాయి విష్ణు గౌడ్ 535, అలాగే తిమ్మాపురం లోని ఏపీ మోడల్ స్కూల్ కమలాకర్ అనే విద్యార్థి 565 ఉత్తమ మార్కులు సాధించారు. అలాగే పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. మహానంది మండలం లో తమ్మడపల్లెకు చెందిన దూదేకుల నిహారిక 584,ఉల్లి శివ మేఘన 982 సాధించారు. పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులు అందరినీ మండల తెలుగుదేశం అధ్యక్షులు ఉల్లి మధు అభినందించారు.

### అంగరంగ వైభవంగా శ్రీ నలంద ఇంగ్లీష్ మీడియం

# తొమ్మిదో వార్షికోత్సవం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్**

**పామిడి ఏప్రిల్ 23 సూర్య న్యూస్** పట్టణం లో ఉన్నటువంటి శ్రీ నలందా స్కూల్ యాజమాన్యం వారు సేవ చేయాలనే మంచి ఉద్దేశంతో ఈ జిల్లాకు వచ్చి నిరుపేద







కుటుంబాలలో వెలుగు నింపాలనే ఉద్దేశంతోనే శ్రీ నలంద ఇంగ్లీష్ మీడియం స్థాపించి గత తొమ్మిది సంవత్సరాల నుండి అంచలంచెలుగా ఎదుగుతూ ఎంతో చక్కటి ఉపాధ్యాయులతో బోధిస్తూ మేము కూడా సేవ చేస్తామని ఉద్దేశంతో ముందు ఉన్నటువంటి శ్రీ నలంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ 9 వ వార్షికోత్సవం బుధవారం విద్యార్థుల తల్లిదండ్రుల ఆదేశాల మేరకు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ ఎండి రవికుమార్ మాట్లాడుతూ ఎప్పటికైనా మనిషికి ఉన్నంతవరకు పుట్టింటికి పోయేదేదైనా ఉందా అంటే ఒక కేవలం విద్య మాత్రమే మంచి మార్గంలో నడుపుతున్నటువంటి ఎందరోకో రోజుకు అభివృద్ధి కావాలన్నా ఎందుకంటే ఇక్కడ డాన్స్ చేస్తున్నటువంటి చిన్నారులు ఎంతో చాకచక్యంగా మనుషులు ఆకట్టుకున్నారు రైతు సాంగ్ పుష్ప సాంగ్ ఒకదాని మించి ఒకటి పిల్లలు నృత్యాలు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎండి రమేష్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పామిడి పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాఫీ విత్ వైసిపి క్యాడర్

**మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షురాలు, ఉషశ్రీ చరణ్**

**పెనుకొండ ఏప్రిల్ 23 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని శెట్టిపల్లి గ్రామం నందు ఉదయమే గ్రామంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి శెట్టిపల్లి





గ్రామం మొత్తం ప్రతి ఇంటింటా వెళ్లి గుడ్ మార్నింగ్ అని ప్రతి ఒక్కరితో పలకరిస్తూ,ప్రతి గడపలో కాఫీ త్రాగుతూ, నాడు జగనన్న చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి గుర్తు చేస్తూ, నేడున్న ఈ కూటమి ప్రతి ఒక్కరిని నమ్మించి మోసం చేసిందని, ఇలాంటి చంద్రబాబుని నమ్మి మోసపోకండి అని ప్రతి ఒక్కరికి వివరిస్తున్న రాష్ట్ర మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైసిపి జిల్లా అధ్యక్షురాలు,పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.వి. ఉషశ్రీ చరణ్, ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర వాల్మీకి విభాగ సంఘం అధ్యక్షుడు పొగాకు రామచంద్ర ,పెనుకొండ మండల ప్రజా ప్రతినిధులు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,శెట్టిపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కొత్తపేటలో అక్రమంగా మట్టి తోలకాలు

**ప్రధాన రహదారి పై మితిమీరిన వేగం...బిక్కు బిక్కుమంటున్న ప్రయాణికులు..పురాతన వంతెనలకు పొంచి ఉన్న ముప్పు**

**కొత్తపేట ఏప్రిల్ 23 సూర్య న్యూస్:** మండలంలో అక్రమ మట్టి తోలకాలకు హద్దు అదుపు లేకుండా పోయింది. గత కొన్ని రోజులుగా భారీ లారీలలో మట్టిని కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న వంతెనల మీదుగా నడుపుతూ ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తూ వీరి వ్యవహారం నడుస్తుంది.అధికార యంత్రాంగం తమకేమీ పట్టనట్లు చూసి చూడనట్లు వదిలేయడంతో వారి ఇష్టారాజ్యంగా మార్చుకుని 24 గంటలు తోలకలు నిర్వహిస్తున్నారు అక్రమార్కులు. బోడిపాలెం వంతెన శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలిపోతుందో తెలియని స్థితిలో ఉన్న భారీ వాహనాలు మాత్రం అధిక లోడు వేసుకుని మితిమీరిన వేగంతో ఆ భారీ వాహనాలు వంతెన పై ప్రయాణిస్తుంటే ప్రజలు భయంతో బిక్కు బిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అసలు మట్టి తవ్వకానికి పర్మిషన్ లేకుండా విచ్చల విడిగా అక్రమంగా తరలిస్తున్న మట్టి మాఫియాకు అండగా ఎవరున్నారన్నది ప్రజల్లో ప్రశ్నార్థకం.ఇంతల విచ్చల విడిగా లారీలు బహిరంగంగా ప్రధాన రహదారి పై





ప్రయాణిస్తున్న అధికారులు ఎందుకు స్పందించడం లేదో తెలియడం లేదని స్థానికులు వాపోతున్నారు.ఈ విషయమై ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి ఈ అక్రమ మట్టి మాఫియాకు కళ్ళెం వేయకపోతే ఈ విషయమై సీఎం,డిప్యూటీ సీఎం ల దృష్టికి తీసుకుని వెళ్తామని అవసరం అయితే నిరాహారదీక్ష లకు దిగుతామని స్థానిక ప్రజలు తెలుపుతున్నారు.

## మున్సిపల్ కౌన్సిల్ వైస్ చైర్ పర్సన్ ఎన్నిక




**మాచర్ల ఏప్రిల్ 23 సూర్య న్యూస్ :** మాచర్ల మున్సిపల్ కౌన్సిల్ వైస్ చైర్ పర్సన్ ఎన్నిక నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు బుధవారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ వైస్ చైర్ పర్సన్ ఎన్నిక పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, అదేవిధంగా ప్రీసైడింగ్ అధికారి మరియు గురజాల రెవెన్యూ డివిజనల్ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నిక 28 ఏప్రిల్ 2025 నాడు అనగా సోమవారం ఉదయం 11 గంటలకు మాచర్ల మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## పులివెందుల వాసికి సంగీతంలో గిన్నిస్ బుక్ రికార్డ్

**పులివెందుల ఏప్రిల్ 23సూర్య న్యూస్:** మున్సిపాలిటిలోని రాజీవ్ కాలనీ లో నివాసం ఉండే దిద్దెకుంట రాజేష్ కుమార్ సంగీతంలో గిన్నిస్ బుక్ రికార్డు సొంతం చేసుకున్నారు.





విజయవాడలోని హలెల్ మ్యుజిక్ స్కూల్ ఆన్లైన్ క్లాస్ ద్వారా సంగీతం నేర్చుకోని 2024 దీసెంబర్ 1న 18 దేశాల లోని 1046 మంది స్వరాలు ఆలపించి ఈ రికార్డును సొంతం చేసుకోన్నారు. ఈ రికార్డును సొంతం చేసుకోన్నందుకు పులివెందుల పాస్టర్ అసోసియేషన్ సభ్యులు, ఎర్రబల్లి కొత్త పల్లి ఇమ్మనుయేలు చర్చి పాస్టర్ సిమోను , మెగివేమన యునివర్శిటి లలిత కళల విభాగం అకాడమిక్ ఇంచార్జ్ అయినటువంటి శేఖర్ రెడ్డి, సుబ్బారాయుడు హర్షం వ్యక్తం చేశారు.

## వీరయ్య చౌదరి హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం..!

**ఘాతుకానికి పాల్పడిన హంతకులను కఠిన శిక్షించాలి:ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి**

**మాచర్ల ఏప్రిల్ 23 సూర్య న్యూస్ :** సంతనూతలపాడు నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేత, పార్టీ అధికార ప్రతినిధి ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య





తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మ నందరెడ్డి బుధవారం అవేదన వ్యక్తం చేశారు. ఒంగోలులోని తన కార్యాలయంలోనే వీరయ్య చౌదరిని దుండగులు అత్యంత కిరాతకంగా నరికి చంపడం అత్యంత దారుణమైన చర్యగా అభివర్ణించారు. ఈ ఘాతుకానికి పాల్పడిన హంతకులను కఠిన శిక్షించాలని కోరారు. దోషులను తక్షణమే గుర్తించి, చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలన్నారు. అలానే ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 95% ఉత్తీర్ణత ఫలితాలు

## సాధించిన వనం ప్రణవి

**కే.జీ.బీ.వీ ప్రిన్సిపాల్ జె.నాగ సుప్రజ**

**ధర్మవరం ఏప్రిల్ 23 సూర్య న్యూస్** పట్టణం కేశవనగర్ లోని వనం ప్రణవి తండ్రి వనం.రమేష్, తల్లి వనం.లక్ష్మి చేనేత కుమార్తె వనం.ప్రణవి శ్రీ సత్యసాయి జిల్లా, పుట్టపర్తి



మండలం, జగరాజు పల్లి గ్రామం లోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో చదువుతున్నది అని 2025 వ సంవత్సరం 10 వ తరగతి ఫలితాలలో 600 గాను 526 మార్కులతో స్కూల్ టాపర్ గా నిలిచింది అని తల్లి వనం. లక్ష్మి, భర్త వనం. రమేష్ (లేట్) సోదరుడు వనం. గణేష్ మరియు బంధు మిత్రులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వనం. ప్రణవి కు అభినందనలు తెలిపారు. అంతే కాకుండా 95% ఫలితాలతో కే.జీ.బీ.వీ బాలికల స్కూల్ టాపర్ గా వనం. ప్రణవి నిలిచినందుకు కే.జీ.బీ.వీ ప్రిన్సిపాల్ జె. నాగ సుప్రజ మరియు స్కూల్ టీచర్స్ అందరు అభినందనలు తెలియజేసారు.

### కీర్తిశేషులు జమలపటి నాగేశ్వరరావు వర్ధంతి సందర్భంగా

## అన్నదాన కార్యక్రమం

**ధర్మవరం ఏప్రిల్ 23సూర్య న్యూస్ :** పట్టణం చెందిన రజనీ ట్రస్టు రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో అనంతపూర్ జిల్లా ఉరవకొండ మండలం ధర్మపురి గ్రామం కి చెందిన




కీర్తిశేషులు జమ్మలపాటి నాగేశ్వరరావు, 5వ జ్ఞాపకార్థం సందర్భంగా అనంతపురం రెయిన్బో చిల్డ్రన్స్ హెూమ్ లో దాదాపు 80 మంది చిన్నారులకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది కుటుంబ సభ్యులు లక్ష్మీదేవి, మాట్లాడుతూ మావారు 5 వర్ధంతి సందర్భంగా ఈ ఒక్క కార్యక్రమం చేయడం జరిగింది అని తెలియజేశారు భార్గవి మాట్లాడుతూ మా మామ వర్ధంతి సందర్భంగా పేదవారికి గుప్పెడు అన్నం పెట్టటం ఆ పేదవారి కళ్లలో ఆనందం కృత్షతలు మనం జీవితమంతా కష్టపడ్డ జీవితం లో కొన్నిసార్లు ఇలా చేయడం వలన ఎంతో సంతోషం, సంతృప్తి,మిగులుతుందని తెలియజేశారు.ఇలాంటి ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన కీర్తిశేషులు జమ్మలపటి నాగేశ్వరరావు, వారి కుటుంబ సభ్యుల కి ట్రస్ట్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు అన్నదానం రక్తదానం చేయాలని అనుకున్న వాళ్లు 9731135903 ఫోన్ నెంబర్ కి సంప్రదించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శ్రీనివాస నాయుడు, దివ్య తేజ్, భార్గవి, లక్ష్మీదేవి, పింకీ, గీతా, ట్రస్టు సభ్యులు కన్నా వెంకటేష్, చంద్రశేఖర్, మన్సూర్ మున్నా, తదితరులు పాల్గొన్నారు.

# చదువంటే నాకు ఇష్టం

### గట్టిగా గాలి వస్తే కొట్టుకుపోయే ఇల్లు, రె క్కాడి తే కాని డొక్కాడని నిరుపేద కుటుంబం

### గోపాలరావుపేట గ్రామాన్ని గొప్పగా చెప్పుకోవాలి...అత్యధిక మార్కులు సాధించిన దీక్షిత

**పినపాక ఏప్రిల్ 23 సూర్య న్యూస్** జిల్లాలోని ఓ మారుమూల గ్రామంలో జన్మించి మొక్కవోని ధైర్యంతో చదువుల తల్లిగా పేరుగాంచి విజయాల బాటలో పయనిస్తూ మట్టిలో మాణిక్యంలా మెరిసింది దీక్షితపినపాక నియోజకవర్గం పినపాక మండలం లోని గోపాల్ రావు పేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం, రెక్కాడితే కానీ డొక్కాడని, కూలి నాలి చేసే గుడుదుల లక్ష్మీ శ్రీనివాస్ దంపతుల కూతురు దీక్షిత చిన్నప్పటినుంచి చదువు పట్ల మక్కువతో, పట్టుదల పెరిగి తన కళ్ళ ముందు స్నేహితులు రోజు స్కూల్ కి వెళ్లి చదువుకుంటుంటే తను కూడా చదువుకోవాలనే కోరిక పుట్టి కరక గూడెం లోని ప్రభుత్వ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చేరి చదువు ప్రారంభించింది. అలాగే ప్రతి తరగతిలో విజయాలనే చవిచూస్తూ, ఉపాధ్యాయులు తన తోటి విద్యార్థుల యొక్క మన్ననలను అందుకుంది. దీక్షిత పట్టుదలతో ఉన్నత



చదువులు చదివి తన సొంత గ్రామం గోపాల్ రావు పేటలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే దృఢ సంకల్పంతో ముందుకెళ్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదువుతూ పదవ తరగతి లో అధిక మార్కులు తెచ్చుకోవడంతో, చైతన్య కాలేజీ యాజమాన్యం దీక్షితను గుర్తించి ఫ్రీ సీటు ఇచ్చి తమ కాలేజీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా మొదటి సంవత్సరంలోనే అత్యధికంగా 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి, ప్రతి ఒక్కరి నోట భళారే దీక్షిత అంటూ ఆశీస్సులు పొందుతుంది దీక్షిత మొదటి సంవత్సరంలోనే అత్యధిక మార్కుల సాధించి అటు చైతన్య కాలేజీ, యాజమాన్యం కు, ఇటు తల్లిదండ్రులకు అదేవిధంగా తన సొంత గ్రామం గోపాలరావుపేట ప్రజలకు వన్నె తీసుకొచ్చిందని పలువురు పొగడ్తలతో ముంచిత్తుతున్నారు. ఉండడానికి పక్కా ఇల్లు లేక, గాలి వాన వస్తే ఎక్కడ కూలి పోతుందో నని బిక్కుబిక్కుమంటూ జీవనం కొనసాగిస్తున్న గడుధుల లక్ష్మీ శ్రీనివాస్ యాదవ్ దంపతులు తన కూతురు దీక్షిత కోసం కూలి నాలి చేస్తూ ఉన్నత చదువులు చదివిస్తున్న



తీరును ప్రతి ఒక్కరు హర్షిస్తున్నారు. ఇలా మట్టిలో మాణిక్యం లాంటి చదువుల బిడ్డ దీక్షిత కుటుంబానికి ఆర్థికంగా చేయూతనందిస్తే భద్రాద్రి జిల్లాకే వన్నె తెచ్చే విధంగా పై చదువులు చదవడానికి దోహదం చేకూరుతుందని స్థానికులు కోరుతున్నారు.అలాగేఆణిముత్యం గడుదుల దీక్షిత మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గోపాల్ రావు పేట గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## పర్యాటకులకు పై దాడి హేయమైన చర్య..!

**ఉగ్రదాడిని రాజకీయ పార్టీలు, కులమతాలకు అతీతంగా ఖండించాలి.**

**భారతీయులంతా ఐకమత్యంగా, సంఘటితంగా కృషి చేయాలి**

**- శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి**

**మాచర్ల ఏప్రిల్ 23 సూర్య న్యూస్ :** ప్రశాంతంగా ఉన్న జమ్మూ లో ఉగ్రవాదులు పర్యాటకులపై దాడి హేయమైన చర్యగా మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి




బ్రహ్మానంద రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో అభివర్ణించారు. ఉగ్రదాడిని రాజకీయ పార్టీలు, కులమతాలకు అతీతంగా ఖండించాలని ఆయన అన్నారు. జమ్మూ కాశ్మీర్ ప్రజలు ప్రశాంత వాతావరణంలో కోరుకుం టున్నారని కొందరు వేర్పాటు వాదులు భారత దేశంలో శాంతియుత వాతావరణాన్ని జీర్ణించుకోలేక అఖండ భారతావనిలో కుల మతాల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జమ్మూ కాశ్మీర్ లో శాంతి పావురాలను ఎగురువేసేందుకు భారతీయులంతా ఐకమత్యంగా, సంఘటితంగా కృషి చేయాలని ఆయన అన్నారు. ఉగ్ర దాడిలో పాల్గొన్న ఎవరిని వదిలి పెట్టవద్ద అని, తగిన గుణపాఠం చెప్పి తీయాల్సిందేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులపై సంస్థలపై కచ్చితంగా ఉక్కుపాదం మోపి అణచివేస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## టెన్త్ క్లాస్ లో ఒప్పిచర్ల విద్యార్థినికి స్టేట్ ర్యాంకు..!

**598 మార్కులు సాధించిన అంగడి పావని చంద్రిక**

**విద్యార్థినికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే జూలకంటి**

**కారంపూడి ఏప్రిల్ 23 సూర్య న్యూస్ :** పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మాచర్ల నియోజకవర్గం, కారంపూడి మండల కేంద్రం, ఒప్పిచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత



ప్రభుత్వ పాఠశాలలో విద్యనుభ్యసి స్తున్న విద్యార్థిని అంగడి పావని చంద్రిక సత్తా చాటింది. 600 మార్కులుగానూ.., 598 మార్కులు సాధించి, రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల ఫలితాల్లో స్టేట్ ర్యాంకుల పట్టికలో నిలిచింది. కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ నేతృత్వంలో ప్రభుత్వ పాఠశాలు వేగంగా పునర్జీవం పోసుకుంటున్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి ఓ ప్రకటనలో బుధవారం హర్షం వ్యక్తం చేశారు. కార్పోరేట్ విద్యా సంస్థకు ధీటుగా పోటీ పడుతూ.., ఏపీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదో తరగతిలో సత్తాచాటడం మంత్రి లోకేష్ నిబద్ధతకు నిదర్శనం అని ఆయన అన్నారు. అలానే పావని చంద్రిక తండ్రికి నేరుగా ఫోన్ చేసి.., విద్యార్థికి అభినందనలు తెలిపినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరచడం మాచర్ల నియోజకవర్గానికే కాక పలనాడుకే గర్వకారణమని ఆయన అన్నారు. భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థిని పావనీ చంద్రిక కు, పాఠశాల ఉపాధ్యాయులకు ఒప్పిచర్ల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి, మాజీ వైస్ ఎంపీపీ పంగులూరి పుల్లయ్య, గ్రామ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన...

## తెదేపా జిల్లా కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి

**పులివెందుల ఏప్రిల్ 23సూర్య న్యూస్:** శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల పట్టణంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం



తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చొరవతో, సీఎం రిలీఫ్ ఫండ్ తో నియోజకవర్గంలోని ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతున్నా మని మైసూరా రెడ్డి అన్నారు. పులివెందుల పట్టణం, బయమ్మ తోట వీధికి చెందిన ఫిలిక్స్ అమృత్ చౌదరి కు %=౦%.50,000/- రూపాయలు, చాకల సావిత్రి కు %=౦%. 40,500/- రూపాయలు, శ్రీరామగుడి వీధికి చెందిన గంగనపల్లి బేగంబీ కు %=౦%. 40,351/- రూపాయలు, మిస్సమ్మ బంగ్లా వీధికి చెందిన షేక్ కలి మునిషా కు %=౦%. 20,000/- రూపాయల చెక్కులను లబ్ధిదారుల ఇంటి దగ్గరకే వెళ్లి చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అలాగే ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని మరియు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, మైసూరా రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్దిదారులు ముఖ్యమంత్రి,నారా చంద్రబాబు నాయుడు, శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి , కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి వెంకటేశ్వర రెడ్డి , జ్ఞానేశ్వర్ నాయుడు,షేక్ మహమ్మద్ రఫీ , షేక్ గౌస్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

### ఎస్.కె నర్సింగ్ ఇనిస్టిషన్లో కోర్సులకు

## అడ్మిషన్ ప్రారంభం

**రైల్వే కోడూరు ఏప్రిల్ 23 సూర్య న్యూస్ :** సీఈసీ, హెచ్ఈసి, ఎంపీసీ,ఎం పి హెచ్ డబ్ల్యు , ఇంటర్ పాస్ అయిన విద్యార్థులకు శుభవార్త మహిళా విద్యార్థులకు జి ఎన్ ఎం నర్సింగ్ చదువుకోవాలని ఆశ ఉన్న విద్యార్థులకు మా కాలేజీ నందు ఉచిత అడ్మిషన్లు ఉన్నాయి గవర్నమెంట్ ఫీజులు



హాస్టల్ ఫీస్ ఓన్లీ కట్టుకుని విద్యార్థులకు చదువుకుని అవకాశం కల్పిస్తున్నామని తిరుపతి, కర్నూల్, హైదరాబాద్ నందు బ్రాంచులు కలవని ఎస్ కే ఎడ్యుకేషనల్ నర్సింగ్ రిజిస్ట్రేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మగతల సిద్ధార్థ తెలిపారు ఆసక్తిగల విద్యార్థులు 7997833901 / 6300089614 నంబర్లకు సంప్రదించాలన్నారు.

## విద్యార్థి ,ఉపాధ్యాయులపై విద్యార్థి సంఘం నాయకుడు దాడి..!

**కల్లుకుంట జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ లో ఈ ఘటన ...తెలిసి తెలియనట్టు విద్యాశాఖ అధికారులు..!**

**పెద్దకడబూరు ఏప్రిల్ 23 సూర్య న్యూస్** మండల పరిధిలో ని కల్లుకుంట గ్రామంలో ఉన్న జడ్.పి. హెచ్.ఎస్ హై స్కూల్ విద్యార్థి ఉపాధ్యాయులపై ఇష్టానుసారంగా నోటికొచ్చినట్టు బూతులు తిడుతూ బెల్టుతో దాడి చేయడానికి పాల్పడ్డాడని గ్రామంలో విద్యార్థి తల్లిదండ్రులు గుసగుసలుగా మాట్లాడు కుంటున్నారు. విద్యార్థి , ఉపాధ్యాయులపై అసభ్యకరంగా ప్రవర్తించిన విద్యార్థి సంఘ నాయకుడు సాధారణంగా విద్యాసంఘాల విద్యార్థుల హక్కులు కోసం పోరాడుతూ మరియు ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను తప్పితే వాటిని ఎండగట్టె విధంగా విద్యార్థి సంఘ నాయకులు ఎందరో పనిచేస్తుంటే మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో ఓ విద్యార్థి నాయకుడు మాత్రం వాటికి వ్యతిరేకంగా విద్యార్థులపై అలాగే ఉపాధ్యాయులపై బూతులు తిడుతూ బెల్టుతో దాడికి పాల్పడడం చాలా సిగ్గుచేటని గ్రామంలో పలువురు మాట్లాడుకుంటున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు మేరకు ఓ విద్యార్థి సంఘ నాయకుడు తన తల్లి అదే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక స్వీపర్గా విధులు నిర్వహిస్తుంటే ఆమెకు ఓ విద్యార్థి అనుకోకుండా బ్యాగుతో




ఆమెను తగలడంతో ఆమె అక్కడికి అక్కడే కింద పడింది. ప్రధానోపాధ్యాయులు ఆ విషయం తెలుసుకొని విద్యార్థులను దండించడం జరిగిందన్నారు.ఈ యొక్క సమస్యను పాఠశాల వరకు వదిలేయకుండా ఆ స్వీపర్ తన కుమారునికి సమాచారం చేరవేసి..ఆ విద్యార్థి సంఘం నాయకుడు ఆవేశం తో పాఠశాలకు వచ్చి విద్యార్థులను ఉపాధ్యాయులను నోటికి వచ్చినట్టుగా నాన్న బూతులు మాట్లాడడం జరిగిందని అక్కడున్న పాఠశాల సిబ్బంది తెలిపారు.. ప్రధానోపాధ్యా యుడు పర్మిషన్ లేకుండా పాఠశాల గదిలోకి వెళ్లి విద్యా ర్థులను నోటికొచ్చినట్టు బూతులతో మాట్లాడుతూ తనకున్న బెల్టుతో దాడికి పాల్పడడం జరిగిందని గ్రామ ప్రజలు తెలిపా రు. ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో ఉన్న సమస్యలను మేము పరిష్కరిస్తామని ఆ విద్యార్థి సంఘ నాయకుడికి తెలి యజేసిన కూడా ఆ విద్యార్థి సంఘం నాయకుడు పాఠశాలలో ఎవరికో నాయకుడికి ఫోన్ చేసి అన్న మనం ఏంటో చూపియాలని వీరంగం సృష్టిం చాడు.. ప్రధానోపాధ్యా యులు ఆయనపై స్థానిక మండల కేంద్రంలో స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు కూడా విద్యార్థి, ప్రధానోపాధ్యాయులు మీడియా మిత్రులకు సమాచారం తెలియజేశారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# విద్యార్థులకు ఉచితంగా కళ్ళజోళ్లు

**జగ్గయ్యపేట ఏప్రిల్23 సూర్య న్యూస్ :** జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణం బలుసుపాడు రోడ్డు లో ఉన్న డాక్టర్ బి.ఆర్



అంబేద్కర్ గురుకులం పాఠశాల /కళాశాలలోగల బాలికలకు19వ తేదీన ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. కంటికి సంబంధించిన పరీక్షలలో 32 మంది బాలికలకు కళ్ళజోడులను రిఫర్ చేయగా వెంటనే మూడు రోజుల లోపే బుధవారం బాలికలకు అందించారు.జయప్రదఫౌండేషన్ చైర్మన్ తరఫున నెట్టెం శివరాం, వైవిఎస్ రెడ్డి,, కట్ట వెంకట నరసింహారావు వారి ద్వారా బాలికలకు ,సిబ్బందికి కళ్ళజోళ్లు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కే లక్ష్మీ సుజాత మాట్లాడుతూ అడిగిన వెంటనే శిబిరం ఏర్పాటు చేసి పిల్లలందరికీ ఉచిత వైద్యం అందించి నందుకు చాలా సంతోషంగా ఉందని, మూడు రోజులకే పిల్లలకు కావలసిన కళ్ళజోళ్లు అందజేసిన పౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## మఠం శివాలయం పునర్నిర్మానికి భూరి విరాళం



**జగ్గయ్యపేట ఏప్రిల్23 సూర్య న్యూస్ :** పట్టణం లో పాలేటివొడ్డున వేంచేసియున్న శివ పంచాయతన క్షేత్రం మఠం శివాలయం పునర్నిర్మాణమునకు జగ్గయ్యపేట వాస్తవ్యులు స్వామి బుద్ధ జనపాల్ (బుద్ధయ్య) మరియు ఆయన కుమారుడు దిలీప్ కుమార్ సంయుక్తంగా ఆలయ కమిటీ సభ్యులకు రూ 1,11,1116 (ఒక లక్ష పదకొండు వేల నూట పదహారు రూపాయలు) విరాళముగా అందజేశారు.వారికి మఠం శివాలయం కమిటీ కృతజ్ఞతలు తెలియజేసింది.

### పదవ తరగతి పరీక్ష ఫలితాలలో
# ప్రభుత్వ పాఠశాలల హవా

**సీతారామపురం ఏప్రిల్ 23 సూర్య న్యూస్** పదవ తరగతి పరీక్షల ఫలితాలలో సీతారామపురం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 82 శాతం ఉతీర్ణత సాధించారని



ఎంఈఓ మస్తాన్ వలి బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. 210 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 172 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ప్రభుత్వ పాఠశాలల తరఫున మండల ప్రథమ స్థాయిలో అయ్యవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సంగ సాని గురుహాసిని (579) మార్కులతో ప్రథమ స్థానంలో ఉండగా బసినేని పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు బండిసుర్ల జాస్మిన్(576) మార్కులతో ద్వితీయ స్థానంలో అదేవిధంగా బద్వేలి తేజస్విని (572) మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలను ఆయన తెలియజేశారు.

### జనయేత్రి ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ ఫలితాలలో
# స్టేట్ ఫస్ట్ ర్యాంకర్లకు సన్మానం

**జనయేత్రి కుటుంబ సభ్యుల కుమార్తెల ప్రభజ్జనం**

**జనయేత్రి ఫౌండర్ మునీర్ అహ్మద్ షరీఫ్**

**మిర్యాలగూడ టౌన్ ఏప్రిల్ 23 సూర్య న్యూస్** మిర్యాలగూడ పట్టణ జనయత్రి కుటుంబ సభ్యులైన సర్దార్,గణేష్ దంపతుల కుమార్తెలు అస్ర,మేఘన లు స్టేట్ ఫస్ట్ ర్యాంక్





సాధించడం జరిగింది.విషయం తెలుసుకున్న జనయత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ తన కార్యాలయంలో తల్లిదండ్రుల సమక్షంలో గారాల కుమార్తెలను సన్మానించారు.ముఖ్య అతిథులుగా కె.ఎల్.ఎన్ కళాశాల కరస్పాండెంట్ కిరణ్ కుమార్ డైరెక్టర్,నరేందర్ రెడ్డి సమక్షంలో జనయత్రి కుటుంబ సభ్యుల మధ్య అంగరంగ వైభవంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ జనంతోనే జనయత్రి జనం కోసం జనయేత్రి అన్న నినాదంతో స్థాపించిన నాటి నుండి ఎన్నో పేద,మధ్య తరగతి కుటుంబాలకు సహకరిస్తూ, పేద విద్యార్థులను తమ సంస్థ ద్వారా అన్ని విధాలుగా సహకరిస్తూ మీకు మేమున్నాము అంటూ ఎంతోమంది విద్యార్థులకు చేయూతను అందిస్తున్నమని జనేయేత్రి ఫౌండేషన్ లో కుటుంబ సభ్యులైన వారి కుమార్తెలు ఎంపీసీలో 468/ 470 మార్కులు, బైపిసి లో 438/440 మార్కులుతో స్టేట్ మొదటి ర్యాంక్ సాధించడం చాలా ఆనందకరమైన విషయమని ఇలాంటి గొప్ప గొప్ప చదువులు చదివి జనయేత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యులైన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఏదైనా సాధించవచ్చునని జనయత్రి కుటుంబ సభ్యుల కుమార్తెలు రుజువు చేశారు. సంస్థ ద్వారా మీకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా విద్యార్థులకు మేము ఎప్పుడు ముందుంటామని ఈ సభాముఖంగా వారు తెలియజేశారు. అనంతరం స్టేట్ ఫస్ట్ ర్యాంక్ విజయం సాధించిన విద్యార్థులకు మిఠాయిలు తినిపించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జనయేత్రి కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## మే 19 నుంచి ఏపీ పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు

**గుంతకల్లు ఏప్రిల్ 23 సూర్య న్యూస్ :** మే19 నుండి 28 వరకు పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. https://www.bse.ap.gov.in/ సైట్లో హెచ్.ఎం



లాగిన్ ద్వారా ఈనెల 24 నుంచి 30 వ తేదీ వరకు ఎగ్జామ్ ఫీజు చ చెల్లించవచ్చునని తెలిపారు.లేటు ఫీజు రూ.50 తో మే 19 వరకు దరఖాస్తు చేయవచ్చు. రీకౌంటింగ్ మరియు రీవెరిఫికేషన్ దరఖాస్తు కు చేసుకోవడానికి ఏప్రిల్ 24 నుంచి మే 01 వరకు అవకాశమిచ్చారు.రీకౌంటింగ్‌కు ఫీజు ఒక్కో సబ్జెక్టుకు రూ.500, రీ వెరిఫికేషన్‌కు రూ. 1000 చెల్లించాలి.

### జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభించిన
# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్

**జగ్గంపేట ఏప్రిల్ 23సూర్య న్యూస్:** స్థానిక గోకవరం రోడ్డులోని కాపు కళ్యాణ మండపంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతుల మీదుగా జరిగింది. ముందుగా సరస్వతి దేవి, సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటాలకు పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనతో ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ స్థాపించడానికి ముఖ్య కారణం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని మా తండ్రి జ్యోతుల నెహ్రూ, మా నాయకులు కార్యకర్తల సహకారంతో స్థాపించడం జరిగిందని అదేవిధంగా నియోజవర్గంలోని ఆడపిల్లలకు పెళ్ళికానుక 20 వేల రూపాయలు అందించడం జరుగుతుందని ఇప్పటికే 250 ఆడపిల్లల పెళ్లిళ్లకు అందించామని ఇంకా 130 మంది ఆడపిల్లల పెళ్లిళ్ల అప్లికేషన్లు రెడీగా ఉన్నావని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో మెగా డీఎస్సీలో ఎక్కువమంది ఉత్తీర్ణత సాధించాలని ఈ కార్యక్రమం తీసుకున్నమని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గతంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా టెట్ కోచింగ్ ఇప్పించామని అందులో 436 మంది కోచింగ్ తీసుకోగా 349 మంది క్వాలిఫై అయ్యారని ఇప్పుడు మళ్లీ మెగా డీఎస్సీ కోచింగ్ కు 193 మంది అప్లికేషన్ పెట్టుకున్నారని 349 మంది ఈ కోచింగ్ సెంటర్ కి హాజరై ఉపాధ్యాయ



ఉద్యోగాలు సాధించాలని ఆయన కోరారు. ముఖ్యంగా మెగా డీఎస్సీ కోచింగ్ కు రాష్ట్రంలోనే బెస్ట్ పేకాలిటీ తీసుకురావడం జరుగుతుందని మీకు కావలసిన అన్ని వసతులతో పాటు భోజనం, టి ఏర్పాటు చేయడం జరుగుతుందని డీఎస్సీ కోచింగ్ కు జగ్గంపేట నియోజకవర్గం లోని అభ్యర్థులందరూ హాజరై ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే నెహ్రూ. విద్యార్థుల బంగారు భవితకు బాటలు వేయాలని ఉద్దేశంతో భూపతిపాలెం స్కూల్ ఒక రోల్ మోడల్ గా తీసుకుని ఆరుసార్లు స్కూల్ కి వెళ్ళానని ఈరోజు 100% టెన్త్ క్లాస్ లో పాస్ అయ్యారని అదేవిధంగా జగ్గంపేట నియోజకవర్గం ప్రభుత్వ పాఠశాలలన్నీ కూడా వచ్చే విద్యా సంవత్సరం నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, కుంచె రాజా, జీనుమణి బాబు, అడబాల భాస్కరరావు, అడబాల వెంకటేశ్వరరావు, ఉంగరాల రాము, వీరం రెడ్డి కాశిబాబు, మంగ రౌతు రామకృష్ణ, పాలచర్ల నాగేంద్ర చౌదరి, జంపన సీతారామచంద్ర వర్మ, బొల్లం రెడ్డి రామకృష్ణ, పైడిపాల సూరిబాబు, పాఠం శెట్టి మురళీకృష్ణ, గుడాల రాంబాబు, కుర్లచిన్న బాబు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ సభ్యులు, డీఎస్సీ కోచింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో వివేకానంద ప్రభంజనం

**జగ్గంపేట ఏప్రిల్ 23 సూర్య న్యూస్:** జగ్గంపేట శ్రీ స్వామి వివేకానంద విద్యాసంస్థ 2025 పదవ తరగతి ఫలితాలలో ప్రభంజనం సృష్టించిందని సంస్థ ప్రిన్సిపాల్ అండ్



కరెస్పాండెంట్ డా.ఒమ్మి రఘు రామ్ ఒక ప్రకటనలో తెలియ జేసారు. ఈరోజు వెలువడిన పదవ తరగతి ఫలితాలలో 500 మార్కులు పైబడి ఇద్దరు విద్యార్థులు, 400 మార్కులు పైబడి 11 మంది విద్యార్థులు, 300 పైబడి 17 మంది విద్యార్థులు సాధించారని తెలియజేశారు, నామాల దారికా సిద్ధి 555 మార్కులతో స్కూల్ ఫస్ట్ గాలి నిలిచారన్నారు. సెకండ్ ప్లేస్ లో 510 మార్కులతో ఆవాల దేవీ శ్రీ నిలిచారన్నారు. మూడవ ప్లేస్ లో 492మార్కులతో గంధం సాత్వికలి నిలిచారని అన్నారు.ఈ సందర్భంగా ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అందించడంతో పాటుగా, సాధారణ విద్యార్థుల నుండి అసాధారణ ఫలితాలు సాధించడం వివేకానంద కృషి చేస్తుందన్నారు.అతి తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందించారు.పిల్లలను తీర్చిదిద్దిన అధ్యాపక బృందాన్ని అభినందించారు.

# విద్యుత్ స్తంభాలకు... విద్యుత్ దీపాలు అమరిక






**హొళగుంద ఏప్రిల్ 23 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని ఎండి హళ్ళి గ్రామంలో సర్పంచ్ సుధాకర్ ఆధ్వర్యంలో విద్యుత్ స్తంభాలకు విద్యుత్ దీపాలను అమర్చినట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామంలో పలు కాలనీలలో విద్యుత్ స్తంభాలకు విద్యుత్ దీపాలు లేకపోవడంతో రాత్రి సమయంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని తెలిసి ఈ ఏర్పాట్లు చేశామన్నారు. అలాగే వేసవి కాలంలో మూగజీవాలైన పశువులు, ఆవులు ఎద్దులకు తాగునీటిని కల్పించే దిశగా ప్రత్యేకంగా తొట్టిని ఏర్పాటు చేసి ఆ తృటిలో నీటిని నింపి మూగజీవాల దాహార్తిని తీర్చటం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.

### కదిరి మున్సిపాలిటీలో వైసీపీకి షాక్..
# నెగ్గిన అవిశ్వాసం!

**కదిరి మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం సఫలం**

**చైర్‌పర్సన్ నజీమున్నీసా, వైస్ చైర్మన్లపై నెగ్గిన అవిశ్వాస తీర్మానం**

**మొత్తం 36 మందికిగానూ 25 మంది కౌన్సిలర్లు తీర్మానానికి అనుకూలంగా ఓటు**

**అవిశ్వాస సమావేశానికి వైసీపీ కౌన్సిలర్లు గైర్హాజరు**

**కదిరి మున్సిపాలిటీ కూటమి వశం కావడంతో టీడీపీ సంబరాలు**

**శ్రీ సత్య సాయి బ్యూరో ఏప్రిల్ 23 సూర్య న్యూస్** సత్యసాయి జిల్లా కదిరి మున్సిపాలిటీలో వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మున్సిపల్ చైర్‌పర్సన్ నజీమున్నీసాతో పాటు వైస్ చైర్మన్లు గంగాదేవి, రాజశేఖర్ రెడ్డిలపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. ఈ పరిణామంతో



కదిరి మున్సిపాలిటీ తెలుగు దేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ఖాతాలోకి చేరింది. కదిరి మున్సిపాలిటీలో మొత్తం 36 వార్డులు ఉండగా, అవిశ్వాస తీర్మానంపై జరిగిన ఓటింగ్‌కు 25 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. హాజరైన సభ్యులందరూ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్లకు వ్యతిరేకంగా ఓటు వేయడంతో అవిశ్వాసం నెగ్గినట్లు అధికారులు ప్రకటించారు. కాగా, అధికార వైసీపీకి చెందిన 11 మంది కౌన్సిలర్లు ఈ సమావేశానికి హాజరు కాలేదు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఓటు అవసరం లేకుండానే కోరం ఉండటంతో తీర్మానం ఆమోదం పొందింది.గత కొంతకాలంగా చైర్‌పర్సన్ నజీమున్నీసాపై సొంత పార్టీ కౌన్సిలర్ల నుంచే వ్యతిరేకత వ్యక్తమవుతోందని, అభివృద్ధి పనులు జరగడం లేదని, పరిపాలనలో పారదర్శకత లోపించిందని ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే టీడీపీ మద్దతుతో కొందరు కౌన్సిలర్లు అవిశ్వాస నోటీసు ఇచ్చారు. తీర్మానం నెగ్గడంతో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు మున్సిపల్ కార్యాలయం వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. గత నాలుగేళ్ల వైసీపీ పాలనలో కదిరి మున్సిపాలిటీలో అవినీతి పెరిగిపోయిందని, పరిపాలనా సౌలభ్యం కొరవడిందని ఆరోపించారు. బడ్జెట్ సమావేశాలు కూడా సరిగా నిర్వహించలేని దుస్థితి నెలకొందన్నారు. అవిశ్వాసానికి మద్దతు తెలిపిన వైసీపీ కౌన్సిలర్లతో సహా సభ్యులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. హిందూపురం తర్వాత కదిరి మున్సిపాలిటీ కూడా కూటమి వశం కావడంపై హర్షం వ్యక్తం చేశారు.

### పదిలో శ్రీ సాయి యేసు ఇంగ్లీష్ మీడియం..
# హైస్కూల్ విజయకేతనం

**చిలమత్తూరు ఏప్రిల్ 23సూర్య న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా వెలుపడిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో చిలమత్తూరు మండల కేంద్రం లో నున్న ఎస్. ఎస్. వై. వి. ఎన్.ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. బుధవారం విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలో చదువుతున్న " రక్షిత రెడ్డి" 589 మార్కులు సాధించి మండల టాపర్గా నిలిచింది. రెండో స్థానంలో ఇదే పాఠశాల చెందిన హర్షితా రెడ్డి 585, మూడో స్థానంలో ఇదే పాఠశాలకు చెందిన చంద్రశేఖర్ యాదవ్ నిలిచారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, పాఠశాల అధ్యక్షులు రాధా మాట్లాడుతూ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించడం చాలా సంతోషంగా







ఉందన్నారు. ప్రతి ఏడాది ప్రతి విద్యార్థిని ప్రోత్సహించే విధంగా పాఠశాల తరఫున ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు నగదు బహుమతి అందజేయడం జరుగుతుందని అదేవిధంగా ఇప్పుడు కూడా మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.15 వేలు, రెండో స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.10 వేలు, మూడో స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ. 5 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. ఎస్. ఎస్. వై. వి. యన్. ఇంగ్లీష్ మీడియం పాఠశాల క్రమశిక్షణకు ఉత్తమ విద్యా బోధనకు కట్టుబడి ఉందని ఆ విధంగా పాఠశాలల విద్యార్థులను తీర్చిదిద్దుతూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తామన్నారు. ఇలాంటి ఫలితాలు భవిష్యత్తులో మరింత మెరుగుపరుచుకుంటామన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ పాఠశాల తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.

సూర్య



### 594 మార్కులతో రైల్వే కోడూరులో చరిత్రను తిరగ రాసిన

# ఆదర్శ విద్యా నికేతన్

**రైల్వే కోడూర్ ఏప్రిల్ 23 సూర్య న్యూస్:** పట్టణ చరిత్రలో తొలిసారిగా రైల్వేకోడూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న ఆదర్శ విద్యా నికేతన్ విద్యార్థిని వల్లెపు మౌనిష



రైల్వేకోడూరు ఆదర్శ విద్యా నికేతన్ లో పదవ తరగతి పరీక్షలలో ప్రభంజనం సృష్టించిందని ఆదర్శ విద్యా నికేతన్ అధినేత కంచిరాజు చంగల్ రాజు తెలియజేశారు. ఇంత మంచి ర్యాంకుతో ఫలితం సాధించిన ఆదర్శ హై స్కూల్ విద్యార్థినిని అధ్యాపక బృందాన్ని చెంగల్ రాజు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫలితాలు వెలువడిన వెంటనే ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో వల్లెపు మౌనిష అనే విద్యార్థిని స్టేట్ ర్యాంకు నందు నాలుగో స్థానాన్ని కైవసం చేసుకుంది ముఖ్యంగా రైల్వే కోడూరు పట్టణంలో మొదటిసారిగా ఈ విద్యార్థి 594 మార్కులతో విజయం సాధించిందని, అలాగే మా పాఠశాలలోని యువరాజు 585, సి ధాత్రి 579, టీ వెంకట బాబేష్ 578, డి సంజయ్ 576, అలాగే 500 పైన మార్కులతో సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా రైల్వే కోడూరులో పదవ తరగతి పరీక్షలలో తమ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు విజయవంతంగా పాస్ కావడం పట్ల ఆయన హర్షాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా విజయవంతంగా ప్రభంజనం సృష్టించిన వల్లపు మౌనిష పాఠశాల సిబ్బంది ఘనంగా అభినందించారు.

# అధికారం అక్రమ నిర్మాణాల కొరకా..?

**అధికారం అడ్డుపెట్టుకొని అక్రమాలకు పాల్పడుతున్న ప్రజాప్రతినిధులు...!**

**విశాఖపట్నం/మురళినగర్ఏప్రిల్ 23సూర్య న్యూస్ :** జీవీఎంసీ, జోన్5, 51వవార్డు, కలింగనగర్ మాధవధార సచివాలయం సంఖ్య 291 లో జనసేనకు చెందిన ఒక



నాయకుడు అనధికారిక నిర్మాణానికి పాల్పడ్డారు ఈ నిర్మాణం పూర్తిగా జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ నియమ నిబంధనలకు జీవోలకు విరుద్ధంగా వేసి ఉన్నారు అదనపు నిర్మాణం జరిగారు ఫ్లోర్ కి రెండు యూనిట్లు నిర్మాణం చేసి ఉన్నారు ఈ నిర్మాణం పై టౌన్ ప్లానింగ్ అధికారులు ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకుపోవడం విశేషం సామాన్యులు చిన్న ఆక్రమణ చేస్తేనే విరుచుకుపడే అధికారులు భారీ ఎత్తున అక్రమ నిర్మాణాలు జరుగుతున్న చర్యలు లేవంటే ఆశ్చర్యపడే పరిస్థితి వస్తుంది బాధ్యతాయుతమైన ప్రజా ప్రతినిధులను చెప్పుకుంటూ అక్రమ నిర్మాణాలు చేసిన వారిని అధికారులు ఏమీ చేయలేక చర్యలు తీసుకోలేకపోతున్నారా.? సామాన్యుడు కొక న్యాయం అధికార పార్టీకి చెందినవారు అక్రమాలు చేస్తే ఒక న్యాయమా.? ఇదేమి పోకడ అధికారులు ప్లానింగ్ నియమ నిబంధనలను చట్టాలను గౌరవించాలి అక్రమాలు ఎవరుచేసినా చర్యలు తీసుకోవాల్సిందే అని స్థానికులు అధికారులపై మండిపడుతున్నారు అధికార దుర్వినియోగానికి అధికారులు పాల్పడకుండా పక్షపాత ధోరణలో ఉండకుండా అందరూ ఒకే న్యాయం చేసే విధంగా అధికారులు ఉండాలి తప్ప అధికార పార్టీ నాయకులు పలుకుబడి ఉన్నవారు అక్రమ నిర్మాణ నిర్మిస్తే వారికి సహకరిస్తూ వారీ వ్యాపారాలలో ప్లానింగ్ అధికారులు భాగస్వామ్యం కావడం కాదు చట్టపరంగా మీ విధులు నిర్వహించండి కళింగ నగర్ లో జరుగుతున్న జనసేన పార్టీకి చెందిన వ్యక్తులదగా చెప్పబడుతున్న ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలనీ జీవీఎంసీ,కమిషనర్ కలెక్టర్ జోన్5 లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై సమగ్ర దర్యాప్తు చేసి సహకరిస్తున్న అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పర్యాటకులకు పై దాడి హేయమైన చర్య..!

**ఉగ్రదాడిని రాజకీయ పార్టీలు, కులమతాలకు అతీతంగా ఖండించాలి**

**భారతీయులంతా ఐకమత్యంగా, సంఘటితంగా కృషి చేయాలి**

**బీ సీ వై పార్టీ రాయదుర్గం నియోజకవర్గం అధ్యక్షులు:గౌని ప్రతాప్ రెడ్డి న్యాయవాది**

**రాయదుర్గం ఏప్రిల్ 23 సూర్య న్యూస్** జమ్మూ కాశ్మీర్ లో టెర్రరిస్టులు జరిపిన కాల్పుల్లో 25 మంది పర్యాటకులు మరణించడం అత్యంత శోచనీయం. ఈ వార్త తెలిసిన వెంటనే



గుండె బరువెక్కింది. మరణించిన వారికి నా సంతాపం తెలుపుతున్నాను. వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని వేడుకుంటు న్నాను! ఇది ఉగ్రవాదుల పిరికి చర్య, మృతుల్లో తెలుగు వారు కూడా ఉన్నారు, మృత్తులందరి కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలబడి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని పిలుపునిస్తున్నాను ఈదాడికి మేమే బాధ్యత అని పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ %ఫ్తవ =వంఅర్ఘుఅఎవ ఖీతీశీత్ (౧=ఖీ%) ప్రకటించడం, ఉగ్రవాదులు ఆర్మీ దుస్తుల్లో వచ్చి హిందువులని గుర్తించి మరీ చుట్టుముట్టి కాల్పులు జరిపి హతమార్చడం దారుణమైన అంశం. టెర్రరిస్టుల అంశంలో భారత ప్రభుత్వం ఇంకా కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరుకుంటూ. ఈవిషయంలో యావద్దేశం ప్రభుత్వానికి సైన్యానికి మద్దతుగా నిలబడాలని కోరుకుంటున్నాను మీ ప్రతి కన్నీటి బొట్టుకి దేశం రక్తం మరుగుతుంది. పేలిన ప్రతి తూటాకు దేశం సాక్ష్యంగా నిలుస్తుంది. మరణించిన ప్రతి కుటుంబానికి దేశం అండగా ఉంటుంది. మారణకాండకు పాల్పడిన ప్రతి ఉగ్రవాదికి దేశం తరపున మరింత ప్రతీకార చర్య ఉంటుంది. జమ్మూ కాశ్మీర్ లోని పహల్గం ప్రాంతంలో జరిగిన ఉగ్ర దాడిలో అశువులు బాసిన పర్యాటకులకు కన్నీటి నివాళి అర్పిస్తూ. ఆ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ. ఉగ్రవాద నిర్మూలనకు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరుతోంది.

## కర్రసాము శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తాతయ్య

**జగ్గయ్యపేట ఏప్రిల్23 సూర్య న్యూస్ :** పట్టణంలో బైపాస్ రోడ్డు వద్ద పట్టణానికి చెందిన మన్నెం నరేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధ్యాన్ చంద్ కర్రసాము శిక్షణ కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో



ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. శిక్షణా కేంద్రం ప్రారంభ అనంతరం వారితో కలిసి ఎమ్మెల్యే కర్రసాము చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కర్ర సాము భారతీయ సాంస్కృతిక యుద్ద కళ అని అన్నారు. దీనిని నేర్చుకుంటే శారీరకంగా, మానసికంగా, దృఢత్వంగా ఉంటారన్నారు. కర్రసాము వస్తే ఎలాంటి విపత్కర పరిస్థితులను అయినా ఎదుర్కోవచ్చునని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలకు ఈ యుద్ధ కళా చాలా అవసరం అని అన్నారు. వారిని వారు రక్షించుకోవడమే కాకుండా ఇతరులను కూడా కాపాడవచ్చు అని అన్నారు. విద్యతో పాటు వ్యాయామం చాలా అవసరమని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం సంతోషకరమని ఈ సందర్భంగా నరేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాయపూడి నరసింహారావు, పెనుగొండ సతీష్, వార్డు కౌన్సిలర్ ఇర్రి నరసింహారావు,కీసర రాంబాబు, మహంకాళి జయప్రకాష్, షేక్ మదార్,కాటగాని నరసింహారావు, గోపిరెడ్డి, ఏపూరి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

### శుభోదయం విత్ పబ్లిక్ కార్యక్రమంలో పాల్గొన్న

# పెనుకొండ కూటమి నాయకులు

**పెనుకొండ ఏప్రిల్ 23 సూర్య న్యూస్** టీడీపీ,జనసేన,ఎన్డీఏ కూటమి నాయకులు,పెనుకొండ పట్టణంలోని టిడిపి, జనసేన,ఎన్డీఏ కూటమి నాయకులు బిసి సంక్షేమ శాఖా సవితమ్మ, సూచనల మేరకు రైల్వే స్టేషన్ కాలనీలో ఈరోజు ఉదయం శుభోదయం విత్ పబ్లిక్ కార్యక్రమంలో పాల్గొని విద్యుత్ స్తంభాల సమస్యలు, స్ట్రీట్ లైట్లు, సిసి రోడ్లు, త్రాగునీటి పైప్ లైన్ల సమస్యల్ని అక్కడి ప్రజల ద్వారా తెలుసుకొని వాటి పరిష్కారం కోసం అధికారులు దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. అక్కడి ప్రజలతో మమేకం కావడం జరిగింది,అదే విధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక 3000 ఉన్న పెన్షన్ 4000 రూపాయలకి పెంపు,దీపం 2 పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్, వచ్చే జూన్ నుంచి తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థికి 15000 రుపాయలు , రైతు సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20000 రూపాయలు జూన్ నెల నుంచి ఇవ్వనున్నట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో ప్రజా సమస్యల్ని,అభివృద్ధి పనులను పట్టించుకోకపోవడం వల్ల ఎక్కడికెళ్లినా తిష్ట వేసాయని,కనీస వసతులు అయిన విద్యుత్ స్తంభాలు, త్రాగునీటి పైప్ లైన్లు, సిసి రోడ్లను వైసిపి నాయకులు ఏర్పాటు చేయలేకపోయారని,అయితే పెనుకొండ ఎమ్మెల్యే, మంత్రి సవితమ్మ,చొరవతో విడతలు వారిగా అన్ని సమస్యల్ని





పరిష్కరిస్తామని టిడిపి పట్టణ కన్వీనర్ శ్రీరాములు, టిడిపి,ఎన్డీఏ, జనసేన, కూటమి నాయకులు పేర్కొన్నారు. అనంతరం కాలనీ వాసులు రైల్వే స్టేషన్ రోడ్డు,డ్రైనేజీ పనులు పూర్తి చేసినందుకు బిసి సంక్షేమ శాఖా మంత్రి సవితమ్మ,కి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా రైల్వే స్టేషన్ రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని,ఇప్పుడు పెనుకొండ ఎమ్మెల్యే,మంత్రి సవితమ్మ, చొరవతో ఇది సాధ్యం అయ్యిందని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. టిడిపి పట్టణ పార్టీ కన్వీనర్ శ్రీరాములు మాట్లాడుతూ మంత్రి సవితమ్మ,సూచనల మేరకు రైల్వే స్టేషన్ కాలనీలో (4 వ వార్డు) శుభోదయం విత్ పబ్లిక్ ప్రోగ్రాం ద్వారా వార్డు సమస్యలు,ప్రజలు సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ పట్టణంలోని టిడిపి నాయకులు త్రివే%శీ%ద్ర, రమణమ్మ, రామలింగ, పాలడుగు చంద్ర, సాయి ప్రసాద్, చంద్రకాంతమ్మ, నరేంద్ర, బోయ నంజుండ, షోకత్, షఫీక్, గోపి, ఖన్నా, బి.కె సోము, బండా నూర్, మల్లికార్జున, అబ్దుల్లా,బిజెపి నాయకులు రామాంజనేయులు, టిడిపి, ఎన్డీఏ, జనసేన,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### పిల్లల పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరిస్తూ,

# ప్రేమగా మెలగాలి

**తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ సభ్యులు**

**మాచర్ల టౌన్ ఏప్రిల్ 23 సూర్య న్యూస్ :** పిల్లల పట్ల ప్రతి తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరిస్తూ, ప్రేమగా మెలిగి, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ



రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కోరే సురేష్ మరియు గుంటూరు జిల్లా మీడియా కోఆర్డినేటర్ బి రమాదేవి అన్నారు. పట్టణంలోని సత్యసాయి విద్యా విహార్ నందు గురువారం నాడు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు పెరిగే పిల్లల పట్ల ఎలా మెలగాలో తెలిపే అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కోరే. సురేష్ %ఊ% గుంటూరు జిల్లా మీడియా కోఆర్డినేటర్ బి. రమాదేవి మాట్లాడుతూ పిల్లలు పెరిగే వయసులో ప్రతి తల్లిదండ్రులు పిల్లల కదలికను గమనిస్తూ, వారిని గైడ్ చేయాలన్నారు. పిల్లల పట్ల ప్రతి చిన్న విషయానికి కోపగించుకోకుండా, స్నేహపూర్వకంగా మెలిగి స్నేహితులుగా వ్యవహరించాలన్నారు. ఆడపిల్లలు చాలా సున్నితంగా ఉంటారని, వారిని మంచి మార్గంలో నడిపిస్తూ, వారికి తగ్గట్లుగా వ్యవహరిస్తూ, ముందుకెళ్లాలని తల్లిదండ్రులకు సూచించారు. సాధ్యమైనంత మేరకు సెల్ ఫోన్ అలవాటు పడకుండా పిల్లలను చూసుకోవాలని కోరారు. పిల్లల కోసం తప్పనిసరిగా తల్లిదండ్రులు తగిన సమయాన్ని కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రుల చేత ప్రమాణాలు చేయించారు. అదేవిధంగా విద్యార్థులకు కూడా తల్లిదండ్రుల పట్ల, గురువుల పట్ల సమాజంలో ఎలా ఉండాలో అనే అంశంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులకు సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ అక్కినేని. అనిల్, సత్యసాయి సేవా సమితి కన్వీనర్ జక్కా. శ్రీనివాసరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు ఎం. సుధాకర్, ప్రిన్సిపల్ వై. రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ మధురవాణి, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పాఠశాలలకు వేసవి సెలవులు

**సీతారామపురం ఏప్రిల్ 23 సూర్య న్యూస్** గురువారం నుండి జూన్ నెల 11వ తేదీ వరకు మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలలకు ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు వేసవి సెలవులు ప్రకటించడం జరిగిందని ఎంఈఓ మస్తాన్వలి తెలిపారు. తిరిగి పాఠశాల పునః ప్రారంభం జూన్ 12వ తేదీన జరుగుతుందని కావున వేసవి సెలవులలో ఎవరూ కూడా ప్రైవేటు తరగతులు నిర్వహించకూడదన్నారు. అట్లు కాదని పాఠశాలలు నిర్వహించిన ఎడల తగిన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయన్నారు.

### బడేమియా హజరత్ ఉరుసు ఉత్సవాల్లో

# పాల్గొన్న ఎమ్మెల్యే సౌమ్య




**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్23 సూర్యన్యూస్** నందిగామ నియోజకవర్గం పెండ్యాల గ్రామములో బుధవారం గ్రామ సర్పంచ్, మైనారిటీ నేతలు మరియు కూటమి నేతలతో కలిసి బడేమియా హజరత్ ఉరుసు ఉత్సవాలలో భక్తులకు, స్థానికులకు మజ్జిగా మరియు రహదారి వెంబడి తినుబండారాల కిట్లను ఏపీ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్యెల్యే తంగిరాల సౌమ్య పంపిణి చేసారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో భక్తి శ్రద్దలతో కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు బడేమియా హాజరత్ ను కొలుస్తారని,ఉభయ తెలుగు రాష్ట్రాలలో వేలాదిగా ప్రభలు పెట్టుకొని మునేటి మార్గాన పెండ్యాల గ్రామము నుంచి తుర్లపాడు గ్రామమునకు తరలి వెళ్లి అక్కడ రాత్రి బస చేసి బందు మిత్రులతో వంటకాలు చేసుకొని అక్కడే అందరూ భోజనం చేస్తారని ఆ బడేమియా హజరత్ అశీసులతో పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని సుఖసంతోషాలతో అందరూ బాగుండాలని ఆ బాబా వారిని వేడుకొన్నట్లు సౌమ్య తెలిపారు.

### హిందూపురం పాఠశాలలో మెరిసిన

# విద్యా కుసుమాలు

**హిందూపురంఏప్రిల్ 23 సూర్య న్యూస్** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పరీక్షకు హాజరైన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. హిందూపురం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థి శోభిక లక్ష్మి 596 మార్కులు సాధించిన విద్యార్థికి ఏజీఎం సుబ్బారెడ్డి పరిపాల అధికారి ప్రభాకర్ రెడ్డి అభినందనలు తెలిపారు. సందర్భంగా శోభిక లక్ష్మి మాట్లాడుతూ మంచి వైద్యం అందించడానికి డాక్టర్ కావాలన్నది నా కోరికని తెలిపింది పాఠశాల ప్రిన్సిపాల్ ఇబ్రహీం తెలిపారు. పట్టణంలోని మేళాపురంలో వేలంగిని మాత పాఠశాలలో అఫీఫా కౌసర్ 591 మార్కులు సాధించిన పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయిని మేరీ స్వరూపారాణి, ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రులు అభినందించారు వైద్య విద్యను చదవాలని తన ఆకాంక్ష అని తెలియజేసింది .





# అమ్మవారుపల్లికి అంతర్జాతీయ కీర్తి

**కియా కంపెనీ సహకారంతో అభివృద్ధి పనులు...నీటి ట్యాంకులు,అంగన్వాడి సెంటర్ వితరణ**

**2 కోట్ల CSR నిధులతో పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య పరికరాలు**

**ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి భూమి పూజ చేసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి మంత్రి సవిత**

**పెనుకొండ ఏప్రిల్ 23 సూర్య న్యూస్** రాష్ట్ర వ్యాప్తంగా మంచి పేరు తెచ్చుకుని,ప్రపంచ పటంలో అమ్మవారుపల్లి పేరు వచ్చిందంటే దానికి కారణం చంద్రబాబు నాయుడే అన్నారు మంత్రి సవిత,పెనుకోండ మండలం అమ్మవారుపల్లి లో బుధవారం 1 లక్ష 80 వేల లీటర్ల నిల్వ సామర్థ్యం గల రెండు వాటర్ ట్యాంకులు,మోడల్ అంగన్వాడి కేంద్రం కు భూమి పూజ నిర్వహించారు మంత్రి సవిత,కియా %జజుూ% కప్ ఢాంగ్ లీ,లీగల్ అడ్వైజర్ యాంగ్లీమా తో కలిసి ఈ పూజలు నిర్వహించారు,అనంతరం మంత్రి సవిత మాట్లాడుతు ప్రపంచ పటంలో నిలిపి,అమ్మవారుపల్లి పేరు దేశ విదేశాల్లో వినిపించేలా చేసిన ఘనత చంద్రబాబుదే అన్నారు,గత వైసిపి హయంలో దోచుకో,దాచుకో అనే విధంగ పాలన చేసారని, నాడు ఎన్నో పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్ నుండి జగన్ ట్యాక్స్ భయపడి పారిపోయాయని,మళ్ళి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిశ్రమలతో పాటు,రాష్ట్రం అభివృద్ధి లో నడుస్తోందన్నారు. గొల్లపల్లి రిజర్వాయర్,కియా పరిశ్రమతో ఇక్కడి ప్రాంతం అభివృద్ధి చెందిందని,లక్ష మందికి ప్రత్యక్షంగా ,పరోక్షంగా ఉపాధి దొరికిందన్నారు,కియా కార్ల పరిశ్రమ యాజమాన్యం వారు సామాజిక బాధ్యతలో భాగంగా అమ్మవారిపల్లిలో నీటి సమస్య తీర్చడానికి రెండు ఓవర్ హెడ్ ట్యాంకులతో పాటు,మోడల్ అంగన్వాడి సెంటర్






నిర్మిస్తున్నారు. సుస్థిర అభివృద్ధిని నడిపించడానికి మరియు చుట్టుపక్కల గ్రామాల నివాసితుల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి కీయా కంపెనీ సహాయం అందిస్తోందన్నారు. కియా సోషల్ కంట్రిబ్యూషన్స్ కింద, కంపెనీ స్థానిక సమాజాల వివిధ అవసరాలను తీరుస్తుందని ప్రధానంగా పర్యావరణం, ఆరోగ్యం, విద్య మరియు సమాజ అభివృద్ధిపై దృష్టి సారిస్తుంది. ప్రజల శ్రేయస్సు మరియు సమాజ సమగ్ర అభివృద్ధికి కీయా కంపెనీ తోడ్పడుతొందని తెలిపారు. పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి %జూ=% నిధుల తో 2 కోట్లతో ఆధునిక వైద్య పరికరాలు అందిచడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప, కీయా యాజమాన్య ప్రతినిధులు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో లేని...
# ప్లానింగ్ సెక్రటరీ

**ప్రభుత్వ నెంబర్ స్విచ్ ఆఫ్ చేసుకుని కూర్చున్న 479 ప్లానింగ్ సెక్రెటరీ కుమార్**


**విశాఖపట్నం/గోపాలపట్నం/ ఏప్రిల్ 23సూర్య న్యూస్:** జీవీఎంసీ,జోన్8,92వ వార్డు 479 సచివాలయం ప్లానింగ్ సెక్రెటరీ ఫోన్ స్విచాఫ్ కొని కూర్చున్నారు గత కొంతకాలంగా




ఈయన ప్రభుత్వం కేటాయించిన ఫోన్ నెంబర్ పనిచేయకపోవడం విశేషం ఈయన విధులకు వస్తున్నారా,రావడం లేదో తెలియడం లేదని స్థానికులు అంటున్నారు ఇప్పటికే అక్రమ నిర్మాణాలు వెనక కుమార్ ప్రధాన హస్తము ఉందని స్థానికులు అంటున్నారు ఈయన క్లస్టర్లో ప్లానింగ్ లేని అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి ప్లానింగ్ సెక్రటరీ మాత్రం అక్రమ నిర్మాణదారులు తప్ప ప్రజలు ఎవరికీ అందుబాటులో లేరు అని స్థానికులు మండిపడుతున్నారు ప్లానింగ్ అధికారులు ఈయన పట్ల ఎందుకు ప్రేమ చూపిస్తున్నారో అర్థం కావడం లేదు ప్రజలకు అందుబాటు లేకుండా ప్రభుత్వ కేటాయించిన ఫోన్ నెంబర్ పనిచేయకపోయినా ప్రజలకు అందుబాటులో లేకపోయినా పరవాలేదు మన జీతభత్యాలు మనకు వచ్చేస్తాయి అన్న ధీమాతో ఉన్నారా..? అధికారులు ఇదే పందాలో నడుస్తూ కిందకి స్థాయి ఉద్యోగులకు మార్గదర్శకాలు ఇస్తున్నారా.? అని స్థానికులు అంటున్నారు కమిషనర్ ఇప్పటికైనా నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న ప్లానింగ్ సెక్రటరీపై సహకరిస్తున్న జోనైట్ ప్లానింగ్ అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కమిషనర్లు కోరుతున్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన...
# జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి

**పామిడి ఏప్రిల్ 23 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త శ్రీనివాసులు పెళ్లికి రావాలని కుటుంబ సభ్యులు ఆహ్వానించారు అందులో



భాగంగానే బుధవారం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ చెన్నకేశవరెడ్డి వధూవరులను ఆశీర్వదించారు అనంతరం శ్రీనివాసులు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం నైరుతి రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ధన్యవాదాలు మనం ఇంకెందుకు మనమందరం ఒకే కుటుంబ సభ్యులం ఇక్కడికి రావడం మా బాధ్యత అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మండల సుధాకర్, ఎర్ర గౌస్ కాసిం, చెన్నకేశవులు, నరసింహులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మండలంలో మెరిసిన ముత్యాలు

**సి.బెళగల్ ఏప్రిల్ 23 సూర్య న్యూస్** మండలంలో ప్రభుత్వ పాఠశాలలు 12 ఉండగా వివిధ పాఠశాలలో విద్యార్థులు బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో






ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మండలంలో టాపర్లుగా నిలిచారని మండల ఎంఈఓ జ్యోతి ఒక ప్రకటనలో తెలియజేశారు. వివరాల్లోకి వెళితే మండలంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న గుండ్రే వుల గ్రామానికి చెందిన గంపరాజు పార్వతమ్మ, గంపరాజు మునిస్వామి దంపతుల కుమారుడు బోయ శరత్ కుమార్ 555/600 మార్కులు సాధించి సి.బెళగల్ మండలం లో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలకు టాపర్ గా నిలిచారు, బి సుజాత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (సంగాల)551/600 సాధించి మండలానికి రెండవ స్థానంలో నిలిచిం ది, బి వినయ్ కుమార్ పురం దొడ్డి పాఠశాలలో 548/600 మార్కులు సాధించి మండ లంలో మూడవ స్థానంలో నిలిచిందని తెలిపారు. పదవ తరగతి ఫలితాలలో సత్తా చాటిన విద్యార్థులకు వారి గ్రామాల నుండి కాకుండా మండల ప్రజలు విద్యార్థులను అభినంది స్తూ. ఇలాంటి ఫలితాలు ఎన్నో చూసి ఉన్నత చదువులు చదవాలని ఆశీర్వదిస్తున్నారు.

## లింగాల పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన
# జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**లింగాల ఏప్రిల్ 23సూర్య న్యూస్:** జిల్లాలోని పులివెందుల సబ్ డివిజన్ పరిధిలోని లింగాల పోలీస్ స్టేషన్ ను బుధవారం జిల్లా "ఎస్పీ అశోక్ కుమార్" తనిఖీ




చేశారు.పోలీసు స్టేషన్ లోని లాకప్ గదులు, రిసెప్షన్, కంప్యూటర్ రూమ్, జనరల్ డైరీ మరియు రికార్డుల నిర్వహణ, పోలీసు స్టేషన్ పరిసరాలను,క్రైమ్ మ్యాప్ ను పరిశీలించారు. పోలీసు స్టేషన్ లకు సంబంధించిన ఫైళ్లను మరియు పలు రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించారు.స్టేషన్లో నిర్వహించే రికార్డ్స్ పెండింగ్ లేకుండా సక్రమంగా నిర్వహించాలన్నారు. స్టేషన్ పరిధిలో నేర మరియు శాంతి భద్రతల పరిస్థితి గురించి, ఎక్కువగా జరిగే నేరాలపై అధికారులను ఆరా తీశారు. రోడ్డు ప్రమాదాల నివారణ,దొంగతనాల కట్టడి, మిస్సింగ్ ,కేసులు మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాలు,అసాంఘిక, కార్యకలాపాల ,నియంత్రణపై ప్రత్యేక దృష్టి , అలాగే పాత నేరస్థులపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. పోలీసు స్టేషన్ల లోని సిబ్బందితో మాట్లాడి వారి పని తీరు, వారు ఏ ఏ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారు, అక్కడ ఏటువంటి పరిస్థితులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు సాంకేతికను, అందిపుచ్చుకోవాలన్నారు. పోలీసు ప్రతిష్టను పెంచే విధంగా మరియు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రతి స్టేషన్ ఆవరణను పచ్చదనం పెంపొందించాలని, ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని పోలీస్ సిబ్బందికి సూచనలు చేశారు.సైబర్ నేరాలు, ప్రతి వాహనదారుడు హెల్మెట్ వాడేలా అవగాహన కల్పించాలని చెప్పారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే పిటిషనర్ల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, బాధలో వచ్చిన వారికి భరోసా కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో పులివెందుల అర్బన్ సీఐ చాంద్ బాషా, రూరల్ సి ఐ, వెంకటరమణ, లింగాల మండల ఎస్సై, మధుసూదన్ రావు, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పది పరీక్షల్లో మండల టాపర్గా ఎన్ఎస్ సందీశ

**పది పరీక్షల్లో హొళగుంద జిపఉ.పాఠశాల టాప్ ఈ ముగ్గురే**

**280 మంది పరీక్షలు రాస్తే 147 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు - హెచ్ ఎం.నజీర్ అహ్మద్**

**హొళగుంద ఏప్రిల్ 23 సూర్య న్యూస్:** రాష్ట్రంలో మార్చి 2025 నందు జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు బుధవారం రాష్ట్ర ప్రభుత్వంలోని విద్యాశాఖ విడుదల చేసింది. దీంతో మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు టాప్ త్రీ స్థానంలో ముగ్గురు విద్యార్థులు నిలిచారని హెచ్ఎం.నజీర్ అహ్మద్ వెల్లడించారు. హెచ్ఎం తెలిసిన వివరాల మేరకు పాఠశాల మొత్తం మీద 280 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందులో నుండి పాఠశాల మొత్తం మీద 53% మంది విద్యార్థులు అనగా 147 మంది విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో 1 స్థానంలో ఎన్ఎస్ సందేశ 584 మార్కులు సాధించగా, 2వ స్థానంలో ఎస్.ప్రవల్లిక 578 మార్కులు, 3వ స్తానంలో రంజిత్ 568 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. మొదటి మూడు స్థానాలను సాధించిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయ బృందము, పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ ద్వారకానాతా చారి మరియు సభ్యులు అభినందనలు తెలిపారు.

**మండల టాపర్గా నిలిచిన ఎన్ ఎస్ సందీశా...** బుధవారం రాష్ట్రం మొత్తం మీద విడుదలైన పదవ తరగతి పరీక్షల ఫలితాలలో మండల టాపర్గా ఎన్ఎస్ సందీశా నిలిచారని మండల విద్యాధికారులు 1,2 జగన్నాథం, సత్యనారాయణ లు తెలిపారు. ఈ సందర్భంగా మండలం మొత్తం మీద అన్ని పాఠశాలల విద్యార్థులు రాసిన ఫలితాలను వారు విడుదల చేశారు. హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 284 మంది విద్యార్థులకు గాను 147 మంది విద్యార్థులు పాసయ్యారని, ఉత్తీర్ణతా శాతం 51.76, ఇంగళదహాల్ జిల్లా



పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 75 మంది విద్యార్థులకు గాను 52 మంది విద్యార్థులు పాసయ్యారని, ఉత్తీర్ణత శాతం 69.33 గా ఉందని అందులోనూ బి. అశోక్ 546 మార్కులు సాధించే పాఠశాల టాపర్గా నిలిచారని అన్నారు. మండలంలోని హెబ్బటం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 112 మంది విద్యార్థులకు గాను 67 మంది విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించి 59.82 ఉత్తీర్ణత శాతంగా ఉంటూ పాఠశాల టాపర్గా కాశీ విశ్వనాథ్ 553 మార్కులు సాధించారని, ఎల్లార్తి (కన్నడ మీడియం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 18 మంది విద్యార్థులకు గాను 13 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 72.22 శాతాన్ని పొంది పాఠశాల టాపర్గా 413 మార్కులతో బి.కావేరి సాధించారనీ, గజ్జెలి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మొత్తం 49 మంది విద్యార్థులకు గాను 21 మంది విద్యార్థులు ఉత్తీర్ణత శాతం 42.86సాధించి 497 మార్కులను బి.రిహానా బాను, మరియు బి.ఎస్.శ్రీనివాసులు సాధించినట్లు, సుళువాయి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (కన్నడ) లో మొత్తం 27 మంది విద్యార్థులకు గాను 17 మంది విద్యార్థులు కలిసి 60.71 శాతం ను 537 మార్కులతో ఎస్.మఠం హర్షిత పాఠశాల టాపిక్గా నిలిచిందని, చివరిగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నందు మొత్తం 33 విద్యార్థులకు 19 మంది పాసై 57.58 శాతాన్ని సాధించి 508 మార్కులతో ఎన్.మనీషా మొదటి స్థానాన్ని పొందిందని ఎంఈఓ లు అన్నారు. మండలం మొత్తం మీద 599 మంది విద్యార్థులకు గాను 336 మంది విద్యార్థులు పాసయ్యారని మండలం మొత్తం మీద 56.09% సాధించినట్లు వారు పేర్కొన్నారు. మొదటి స్థానంలో నిలిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హొళగుందలోని టాప్ 3 స్థానంలో ఉన్న విద్యార్థులతో పాటు ఇతర పాఠశాలలో మొదటి స్థానాన్ని పొందిన అందరూ విద్యార్థులను ఎంఈఓ సత్యనారాయణ, జగన్నాథంలతో పాటు ఆయ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, వారిని అభినందించారు.

## ఉపాధి హామీ కూలీల బిల్లులు వెంటనే...
# కూలీల ఖాతాలో జమ చేయండి

**సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వి.వెంకటరాముడుయాదవ్**


**యాడికి ఏప్రిల్ 23 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ అధ్యక్షతన ఆయన కార్యాలయంలో సిపిఐ జిల్లా కౌన్సిల్



సభ్యులు వెంకటరాముడు యాదవ్ ఆధ్వర్యంలో సిపిఐ నాయకులతో కలిసి ఉపాధీ హామీ కూలీ బిల్లులు వెంటనే కూలీల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారుఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వి వెంకట్రాముడు యాదవ్ సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ,మండల వ్యాప్తంగా గత 14 వారాలుగా కూలీలకు బిల్లులు రాక పస్తులతో ఆలమటిస్తున్నారు కావున తక్షణమే పెండింగ్లో బిల్లుల ఉన్నటువంటి అన్ని బిల్లులను తక్షణమే కూలీలు ఖాతాలో జమ చేయాలి అదేవిధంగా 200 రోజులు పని దినాలు పెంచి రోజు కూలి 700 రూపాయలు అందించాలని సిపిఐపార్టీగా డిమాండ్ చేస్తున్నాం. కూలీలకు గంపలు,పారలు, గడార్లు అందించాలి పనిచేసే చోట కూలీలకు మెడికల్ కిట్లు, మంచినీరు, మజ్జిగ, అందుబాటులో ఉంచాలని డ్రైలాండ్ హార్టికల్చర్ ద్వారా నాణ్యమైన పండ్ల మొక్కలు అందించాలి డ్రైలాండ్ హార్టికల్చర్ రైతులకు కూడా బిల్లులు అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాడిపత్రి నియోజకవర్గ కార్యదర్శి ఓబిరెడ్డి సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, పట్టణ కార్యదర్శి చిన్న కుల్లాయి రెడ్డి సిపిఐ సీనియర్ నాయకులు వెంకటస్వామి, చారు ఆంజనేయులు, పుట్లూరు నరసింహులు, వెంకటరమణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు తాగునీటి సమస్య తీర్చండి : సిపిఐ నాయకులు

**యాడికి ఏప్రిల్ 23 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని వెంగమ నాయుడు కాలనీలో గత పది రోజుల నుండి తాగునీరు రాకపోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదు



ర్కొంటున్నారు. తాగునీరు లేక దూర ప్రాంతాలకు వెళ్లి నీటిని తీసుకు రావడానికి చాలా కష్టంగా ఉందన్నారు. వెంటనే తాగునీటి సమస్య తీర్చాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ సిపిఐ నాయకులు కాలనీ వాసులతో కలిసి బుధవారం ఎంపీడీవో వీర్రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాడిపత్రి నియోజకవర్గ కార్యదర్శి ఓబిరెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, సిపిఐ పట్టణ కార్యదర్శి చిన్న కుల్లాయి రెడ్డి, పట్టణ సహాయ కార్యదర్శి వెంకటస్వామి ,చేనేత మండల సహాయ కార్యదర్శి చారు ఆంజనేయులు సిపిఐ నాయకులు వెంకటరమణ, సురేష్ వెంగమ నాయుడు కాలనీవాసులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీ

**ఇద్దరి వ్యక్తులకు గాయాలు**

**మహానంది ఏప్రిల్ 23 సూర్య న్యూస్** మండలం లో ఆర్ఎస్ గాజులపల్లి గ్రామ పరిధిలోని మహానంది–బోయలకుంట్ల రహదారి వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీ కొన్న గుర్తు తెలియని వాహనం ఢీకొందని స్థానికులు తెలిపారు.బుధవారం వారు తెలిపిన వివరాల మేరకు ఆళ్లగడ్డ మండలం పడకండ్ల గ్రామానికి చెందిన శ్రీనివాసులు మరో వ్యక్తి ద్విచక్ర వాహనంపై వస్తుండగా, గుర్తుతెలియని వాహనం ఢీకొందని తెలిపారు. ఈ ప్రమాదంలో శ్రీనివాసులు అనే వ్యక్తికి తలకు తీవ్ర గాయాలు




కాగా, మరో వ్యక్తి స్పృహలో లేడని తెలిపారు. మహానంది రోడ్డు విభాగం పోలీస్ సిబ్బంది, స్థానికులు గాయపడిన వారిని రోడ్డు సేఫ్టీ పోలీసులు పీరయ్య, ఆర్ఎస్ గాజులపల్లె పాశం శ్రీనివాసులు 108 వాహనంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై విచారణ చేపట్టారు.

## టోర్నమెంట్లో విజయం సాధించిన
# పాత్రికేయుల జట్టు

**పామిడి ఏప్రిల్ 23 సూర్య న్యూస్ :** గుంతకల్ నియోజకవర్గ శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం సమ్మర్ టోర్నమెంట్ బుధవారం మండల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ చేతుల మీదుగా మొదటి




రోజు కావడంతో మండల ఇన్చార్జి గుమ్మలూరు ఈశ్వర్ వేసి ప్రారంభించారు అందులో పామిడి ఇండియా జట్టు పామిడి పాత్రికేయులు జట్టు తలపడ్డాయి అందులో మొదటగా చేసిన టీం 10 ఓవర్లో 84 చేశారు అనంతరం పాత్రికేయులు జట్టు బాలు ఉండగానే విజయం సాధించారు ఉంచడంతో అక్కడ ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు ఎందుకంటే మొదటి రోజే పామిడి జట్టులో పాత్రికేయులు విజయం సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు జట్టుకు బిజెపి నాయకురాలు పూజారి లక్ష్మీదేవి దుస్తులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సూర్య వెలుగు దినపత్రిక రిపోర్టర్ కత్తిరిమల సుబ్బు, సుమన్ టీవీ శీన, టెన్ టీవీ శివ, తులనాగరాజు, మల్లికార్జున, బీమా చౌదరి, సూరి తెదేపా నాయకులు జింకల సంజీవ, బొమ్మ మోహన్, ఓబులాపురం వెంకటేశు మహేష్, కర్రూరు శివశంకర్, మేనేజర్లు ఎర్రి స్వామి, వెంకట్, తదితరులు పాల్గొన్నారు .నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అతి సాధారణ విద్యార్థుల చేత...
# అసాధారణ ఫలితాలు సాధించిన విజన్ విద్యాసంస్థ





**యాడికి ఏప్రిల్ 23 సూర్య న్యూస్:** మండలంలో అతి సాధారణ విద్యార్థుల చేత అసాధారణ ఫలితాలు రాబట్టడం లో మరోసారి తమ సత్తా ను చూపిన విజన్ విద్యా సంస్థ.. పదవ తరగతి ఫలితాల లో 60 మంది కి గాను 13 మందికి 550 మార్కులకు పైగా, 29మంది కి 500 మార్కులకు పైగా సాధించారు.. ఇందులో 586 మార్కులతో హెచ్. మాధవి, 582 మార్కుల తో యం. అసిఫ్, 578 మార్కులతో యం. కల్పన, డి.జ్ఞానేశ్వర్ సాయి, 574మార్కుల తో డి.విజయ లక్ష్మి, 573 మార్కులతో యు.లోహిత 572మార్కులతో డి.నిక్షిత 568మార్కులతో డి.అఖిల 566 మార్కులతో సి.నరసింహ, 565 మార్కులతో సి నవ్యశ్రీ, 565 మార్కులతో ఏ.గౌస్ బాష 553 మార్కులతో బి.పవన్ కుమార్, 553 మార్కులతో కే. రేణుక, 547 మార్కులతో పి.వరలక్ష్మి మరియు కే.జయ రంగ,535 మార్కులతో యం.లక్ష్మి, బి.రాజ వర్ధన్ నాయుడు, కే.దీపిక, 530 మార్కులతో టి.హాఫీజా, వి. జయశ్రీ, 528 మార్కులతో బి.సింధుజా రెడ్డి, 5 23 మార్కులతో వి.అప్సర్, 517 మార్కులతో యస్. విక్రాంత్ రెడ్డి 516 మార్కులతో కే.రుతిక, 506 మార్కులతో యన్. హర్షిని 505 మార్కులతో డి.యశ్వంత్ 504 మార్కులతో సనా కౌసర్, 502 మార్కులతో సి. ప్రణతి,500 మార్కులతో జూహీత ప్రియా తమ ప్రతిభను కనబరిచారు.. ఈ ఫలితాలు సాధించిన విద్యార్థులను విజన్ యాజమాన్యం అభినందించడం జరిగినది.. సహకారం అందించిన తల్లి దండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య

రువారం 24 ఏప్రిల్, 2025

## ప్లానింగ్ సెక్రెటరీ కుమార్...
# విధుల్లో ఉన్నాడా..?


**ప్రభుత్వ నెంబర్ స్విచ్ ఆఫ్ చేసుకుని కూర్చున్న 479 ప్లానింగ్ సెక్రెటరీ కుమార్**

**విశాఖపట్నం/గోపాలపట్నం ఏప్రిల్ 23 సూర్య న్యూస్:** జీవీఎంసీ,జోన్8,92వ వార్డు 479 సచివాలయం ప్లానింగ్ సెక్రెటరీ ఫోన్ స్విచాఫ్ కొని కూర్చున్నారు గత




కొంతకాలంగా ఈయన ప్రభుత్వం కేటాయించిన ఫోన్ నెంబర్ పని చేయకపోవడం విశేషం ఈయన విధులకు వస్తున్నారా,రావడం లేదో తెలియడం లేదని స్థానికులు అంటున్నారు ఇప్పటికే అక్రమ నిర్మాణాలు వెనక కుమార్ ప్రధాన హస్తము ఉందని స్థానికులు అంటున్నారు ఈయన క్లస్టర్లో ప్లానింగ్ లేని అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి ప్లానింగ్ సెక్రటరీ మాత్రం అక్రమ నిర్మాణదారులు తప్ప ప్రజలు ఎవరికీ అందుబాటులో లేరు అని స్థానికులు మండిపడుతున్నారు ప్లానింగ్ అధికారులు ఈయన పట్ల ఎందుకు ప్రేమ చూపిస్తున్నారో అర్థం కావడం లేదు ప్రజలకు అందుబాటు లేకుండా ప్రభుత్వ కేటాయించిన ఫోన్ నెంబర్ పనిచేయకపోయినా ప్రజలకు అందుబాటులో లేకపోయినా పరవాలేదు మన జీతభత్యాలు మనకు వచ్చేస్తాయి అన్న ధీమాతో ఉన్నారా..? అధికారులు ఇదే పందాలో నడుస్తూ కిందకి స్థాయి ఉద్యోగులకు మార్గదర్శకాలు ఇస్తున్నారా.? అని స్థానికులు అంటున్నారు కమిషనర్ ఇప్పటికైనా నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న ప్లానింగ్ సెక్రటరీపై సహకరిస్తున్న జోనైట్ ప్లానింగ్ అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కమిషనర్లు కోరుతున్నారు.

## కెవిఎస్ రెడీమేడ్ సర్పంచి సమేత ఆహ్వానం మేరకు విచ్చేసిన
# టిడిపి ఇంచార్జ్ రూపానంద రెడ్డి



**రైల్వే కోడూరు ఏప్రిల్ 23 సూర్య న్యూస్:** పట్టణంలోని ఎస్వీఎస్ రెడీమేడ్ ప్రొప్రైటర్ కారుమంచి సంయుక్త ఆహ్వానం మేరకు రైల్వేకోడ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి రెడీమేడ్ షాప్ కు విచ్చేసి రెడీమేడ్ షాప్ ని పరిశీలించి ఆర్థిక స్థితిగతులను గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం మాజీ మిలిటరీ సైనికుడు వెంకటసుబ్బయ్య చేసిన సమాజ సేవ పలాంశాల గురించి జ్ఞాపకం చేసుకున్నారు.కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి ,నాగేంద్ర, మార్కెట్ జనసేన నాయకులు చంద్ర, వెంకటేష్, తాతంశెట్టి ప్రసాద్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సంయుక్త కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పేదల భూములపై పెత్తందారులు పాగా-
# అధికారుల నిర్లక్ష్యం అంటున్న సిపిఐ

**రైల్వే కోడూరు ఏప్రిల్ 23 సూర్య న్యూస్:** అన్నమయ్య జిల్లా పెనగులూరు మండలం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 9 గంటలకు కబ్జాకు గురి







అయినటువంటి భూములను సిపిఐ నాయకులు పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య పెనగలూరు మండల కార్యదర్శి గానిగి పెంట ఆది నారాయణ మాట్లాడుతూ పెనగలూరు మండల పరిధిలో ఎక్కడ పట్టిన భూ కబ్జాలు జరుగుతున్నా కూడా రెవెన్యూ అధికారులు మాత్రం భూకబ్జాదారులకు తొత్తులుగా మారి వాళ్లు ఇచ్చిన ముడుపులు తీసుకొని తెలిసితెలియనట్లుగావ్యవహరిస్తున్నారని అన్నారు.నల్లపరెడ్డి పల్లి పంచాయతీ రెవెన్యూ సర్వేనెంబర్ 1131లో కొంతమంది నిరుపేద అయినటువంటి వారు ముగ్గురు 15 ఎకరాలు వాళ్ల అనుభవంలోఉన్నటువంటి భూమిని గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో వైఎస్ఆర్సిపి కి సంబంధించిన కొరముట్ల హరి అనే అతను పార్టీని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ భూమి నాలుగు ఎకరాలు వేరే వాళ్ళ దగ్గర నుండి కొని సదరు భూమిని అడ్డుపెట్టుకొని పేదవారు అనుభవంలో ఉన్న భూమి15 ఎకరాలు మరియు ప్రభుత్వ భూమి 10 ఎకరాలు మొత్తం 30 ఎకరాలు కబ్జా చేసి దర్జాగా భూమి చుట్టూ పెన్షన్ తీసుకోవడం జరిగింది కొంతమంది రెవెన్యూ వారికి కంప్లైంట్ ఇవ్వగా అధికారులు వచ్చి సదరు భూమి సర్వే చేసి 30 ఎకరాలు ప్రభుత్వ భూమిని కబ్జాకు గురి అయిందని వెంటనే హెచ్చరిక బోర్డు పెట్టడం జరిగింది బోర్డు పెట్టిన తర్వాత వెంటనే వైసిపి నాయకుడు కొరముట్ల హరి రెవిన్యూ వారిని లెక్క చేయకుండా బోర్డును తొలగించడం జరిగింది. మళ్లీ ఈ మధ్యకాలంలో రెవెన్యూ వారు హెచ్చరిక బోర్డులు నాటడం జరిగిందని జ్యోతి చిన్నయ్య అన్నారు. రెవెన్యూ అధికారులు భూకబ్జాదారుడు పైన చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు ఎందుకు పెట్టలేదని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా మేము అడుగుతున్నాం అన్నారు.భూకబ్జాలు జరుగుతున్న కూడా రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం అనేది దుర్మార్గమైన చర్యఅనిఅన్నారు.భూకబ్జాదారులకు అండగా ఉండి వారు ఇచ్చిన ముడుపులు తీసుకొని చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నటువంటి రెవెన్యూ అధికారుల పైన కలెక్టర్ గారు విచారణ జరిపి తగు చర్యలు తీసుకుని అధికారులను సస్పెండ్ చేయాలని లేనిపక్షంలో కలెక్టరేట్ ఎదుట సిపిఐ కార్యకర్తలతో కలిసి నిరసన ఆందోళన కార్యక్రమం చేపట్టడ జరుగుతుందని సిపిఐ పార్టీ నాయకులు జ్యోతి చిన్నయ్య డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పెనగలూరు మండల సహాయ కార్యదర్శి గిరి లక్ష్మీనారాయణ శంకరయ్య పాల్గొన్నారు.

## పవర్ టిల్లర్ లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు

**ఆత్రేయపురం ఏప్రిల్ 23 సూర్య న్యూస్:** రైతుల అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం సబ్సిడీ పై అందిస్తున్న పవర్ టిల్లర్ లను రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద



కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలం లొల్ల గ్రామానికి చెందిన కల్లూరి వీరభద్రం, పేరవరం గ్రామానికి రావిపాటి కాశీ విశ్వనాథం,చెందిన ఆత్రేయపురం గ్రామానికి చెందిన ఇందుకూరి సూర్యనారాయణ రాజు లకు సబ్సిడీ పై ఈ పవర్ టైలర్ లను అందించినట్లు ఎమ్మెల్యే సత్యానందరావు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, కాయల జగన్నాథం, కాస సాగర్,సాధనల శ్రీను, పడాల బుల్లి కొండారెడ్డి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యాటకులకు పై దాడి హేయమైన చర్య..!

**ఉగ్రదాడిని రాజకీయ పార్టీలు, కులమతాలకు అతీతంగా ఖండించాలి: ధర్మవరం 16 వార్డు కౌన్సిలర్ కేత లోకేష్**



**ధర్మవరం ఏప్రిల్ 23 సూర్య న్యూస్ :** పట్టణం 16 వార్డు కౌన్సిలర్ కేతా లోకేష్ తన నివాసంలో మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లో టెర్రరిస్టులు జరిపిన కాల్పుల్లో 25 మంది పర్యాటకులు మరణించడం అత్యంత శోచనీయం.ఈ వార్త తెలిసిన వెంటనే గుండె బరువెక్కింది.మరణించిన వారికి నా సంతాపం తెలుపుతున్నాను.వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వేడుకుంటున్నా ను! ఇది ఉగ్రవాదుల పిరికి చర్య, మృతుల్లో తెలుగు వారు కూడా ఉన్నారు, మృత్తులందరి కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలబడి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని పిలుపునిస్తున్నాను ఈదాడికి మేమే బాధ్యత అని పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ The Resistance Front (TRF) ప్రకటించడం, ఉగ్రవాదులు ఆర్మీ దుస్తుల్లో వచ్చి హిందువులని గుర్తించి మరీ చుట్టుముట్టి కాల్పులు జరిపి హతమార్చడం దారుణమైన అంశం. టెర్రరిస్టుల అంశంలో భారత ప్రభుత్వం ఇంకా కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరుకుంటూ. ఈ విషయంలో యావద్దేశం ప్రభుత్వానికి సైన్యానికి మద్దతుగా నిలబడాలని కోరుకుంటున్నాను మీ ప్రతి కన్నీటి బొట్టుకి దేశం రక్తం మరుగుతుంది.పేలిన ప్రతి తూటాకు దేశం సాక్ష్యంగా నిలుస్తుంది. మరణించిన ప్రతి కుటుంబానికి దేశం అండగా ఉంటుంది.మారణకాండకు పాల్పడిన ప్రతి ఉగ్రవాదికి దేశం తరఫున మరింత ప్రతీకార చర్య ఉంటుంది.జమ్మూ కాశ్మీర్ లోని పహల్గం ప్రాంతంలో జరిగిన ఉగ్ర దాడిలో అశువులు బాసిన పర్యాటకులకు కన్నీటి నివాళి అర్పిస్తూ.ఆ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ.ఉగ్రవాద నిర్మూలనకు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# మే డే స్ఫూర్తితో పోరాటలు

**సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ**

**దేవనకొండ ఏప్రిల్ 23సూర్య న్యూస్ :** వెట్టిచాకిరి ఎనిమిది గంటల పని విధానంపై పోరాడిన అమరుల త్యాగ ఫలితంతో సాధించుకున్న మేడే స్ఫూర్తితో ప్రభుత్వాలు




అనుసరిస్తున్న కార్మిక కర్షక విధానాలపై పోరాటాల నిర్వహిద్దామని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్లు పేర్కొన్నారు. బుధవారం నాడు స్థానిక అయ్యప్ప స్వామి గుడి ఆవరణలో సిఐటియు మండల కమిటీ సమావేశం సంఘం మండల అధ్యక్షులు పాండురంగడు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలను మండల కార్మిక వర్గం జయప్రదం చేయాలని కొరారు మే డే స్ఫూర్తితో కార్మిక హక్కుల పైన చట్టాల పైన దాడి చేస్తున్న కార్పొరేట్ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమిద్దమని ఐక్య పోరాటాలు సమస్యలకు పరిష్కారం మార్గమని వారు పిలుపునిచ్చారు పోరాడి సాధించుకున్న అనేక హక్కులను బడా పారిశ్రామిక ,కార్పొరేట్ల ఆనందం కొరకు నిర్వీర్యం చేశారని దేశ సంపద సృష్టిస్తున్న కార్మిక వర్గ చట్టాల అమలకై పోరాడుదామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అశోక్, మండల నాయకులు నాగేష్, రమేష్, సుధాకర్, రవీంద్ర, జ్యోతి, వెంకటలక్ష్మి, ఇనాయతుల్లా, అంజి, నాగేంద్ర,మహేంద్ర, రాము, రంగడు, రాముడు, బండ్లయ్య మరియు ఆయా యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

# కిడ్స్ పాఠశాలలో అద్భుత ఫలితాలు

**10వ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత**

**మాచర్ల ఏప్రిల్ 23 సూర్య న్యూస్ :** పదవ తరగతి ఫలితాల్లో కిడ్స్ పాఠశాల అద్భుత ఫలితాలను సాధించి 100 శాతం ఉత్తీర్ణతతో విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు ప్రిన్సిపల్ జె.వి. ఎన్.ఆర్.కె. శాస్త్రి తెలిపారు. 102 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షకు హాజరు కాగా



వంద శాతంఉత్తీర్ణత సాధించారని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో ప్రథమ స్థానంలో కాకర్ల వెంకట కావ్య 593/600 మార్కులతో కైవసం చేసుకుంది. అక్షిత 585/600, యశ్వంత్ 584/600 ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించినట్లు వివరించారు. ఈ ఫలితాలలో 36 మంది విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించారని, 66 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం కె.సి.పి యాజమాన్యం విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. మాచర్ల పట్టణానికి చెందిన కిడ్స్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు ప్రిన్సిపల్ జె.వి. ఎన్.ఆర్.కె. శాస్త్రి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూటరెండు మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు కాగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. కాకర్ల వెంకట కావ్య 593/600 మార్కులతో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది.అక్షిత 585/600, యశ్వంత్ 584/600 ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించినట్లు వివరించారు. ఈ ఫలితాలలో 36 మంది విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించారు . 66 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం కె .సి .పి యాజమాన్యం విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.విద్యార్థుల తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్లాస్టిక్ రహిత లగేజ్ బ్యాగులు వాడటమే ఉత్తమం




**హిందూపురం ఏప్రిల్ 23సూర్య న్యూస్:** పట్టణంలోని కేం బ్రిడ్జి మాంటిసోరి ఫ్రీ స్కూల్ లో డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, రోటరీ క్లబ్ ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత లగేజ్ బ్యాగులను వాడటం వల్ల ఆరోగ్యానికి, వాతావరణ కాలుష్యం తగ్గించడానికి వీలవుతుందన్నారు. పోటీలో పాల్గొన్న విద్యార్థులందరికీ బట్టల సంచులను పంపిణీ చేశారు, అదేవిధంగా మన గ్రహం భూమిని రక్షించడంపై ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ గౌడ్ ,ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ విద్య, భువన, రోటరీ క్లబ్ సభ్యులు బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## 10 ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థుల
# ప్రభంజనం

**గుంతకల్లు ఏప్రిల్ 23 సూర్య న్యూస్ :** పట్టణంలో గల శ్రీ చైతన్య పాఠశాలల విద్యార్థులు ఏ.పి ఎస్. ఎస్.సి-2025 పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు టీ.ఆర్. దీక్షిత్ 596/600 మార్కులు సాధించి అనంతపురం జోన్లో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నాడు. ఎన్ తేజశ్రీ 594/600, పి.మిథిలేష్ 593/600, జి. కార్తీక్ కుమార్ 592/600, నోయల్ రిచర్డ్, 591/600, ఎస్.సల్మా 590/600 మార్కులు సాధించి , గుంతకల్లు టౌన్ లో ప్రథమ స్థానంలో నిలిచి విజయ ధంకా మోగించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సుబ్బారెడ్డి విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పరీక్ష ఏదైనా ఫలితాలలో శ్రీ చైతన్య ఎప్పుడు ముందుంటుందని వ్యాఖ్యానించారు. అలాగే శ్రీ చైతన్య 1,2,3 శాఖల ప్రిన్సిపాల్స్ వీరేష్ బాబు, నారాయణస్వామి, పురుషోత్తం ను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్స్, సి. ఇన్చార్జులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు.









## మల్లెల మురళీధర్ రెడ్డి ఆక్రమించిన స్థలాన్ని మాకు ఇప్పించాలంటూ
# కలెక్టర్, ఎస్పీలను మొరపెట్టుకున్న మాజీ సైనికుడు

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 23 సూర్య న్యూస్** స్థానిక కొత్తపల్లి గ్రామపంచాయతీ ఎంజి ఆటోనగర్ దగ్గర లోని సర్వే నెంబరు 509/1 లో 8 సెంట్లు స్థలాన్ని కొందరు పెద్దలు ఆక్రమించారంటూ కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ మండలం పడకండ్ల గ్రామానికి చెందిన మాజీ సైనికుడు పెట్టా రవికుమార్ బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో తన ఆక్రోసం వెళ్లబుచ్చారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ సైనికుడిగా రిటైర్మెంట్ అయి వచ్చిన డబ్బులతో తాను ఎనిమిది సెంట్ల స్థలాన్ని కొత్తపల్లికు చెందిన నా గులారపు దేవభూషణం ద్వారా కొన్నానని అయితే మల్లెల మురళీధర్ రెడ్డి అనే వ్యక్తి పక్కనున్న స్థలం కొని తనది కూడా కలిపేసుకుని దౌర్జన్యంగా తన స్థలంలో పాటిన రాళ్లను తొలగించారని జిల్లా కలెక్టర్ ఎస్పీలు కల్పించుకొని తన స్థలాన్ని తనకు ఇప్పించి న్యాయం చేయాలని లేని పక్షంలో తనకు జీవనాధారం ఉండదని రోడ్డున పడతానని ఆవేదన వెల్లబుచ్చారు.



# పొగాకును కొనుగోలు చేయాలి

**రైతులను మోసం చేస్తున్న కంపెనీల పై క్రిమినల్ కేసులు పెట్టాలి...సిపిఎం**

**దేవనకొండ ఏప్రిల్ 23సూర్య న్యూస్ :** మండల వ్యాప్తంగా రైతాంగం దగ్గర ఉన్న పొగాకును వెంటనే ఆయా కంపెనీలు కొనుగోలు చేయాలని కొనుగోలు చేయని కంపెనీలపై క్రిమినల్ కేసులు పెట్టాలని సిపిఎం జిల్లా నాయకులు బి వీర శేఖర్ ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు అశోక్ లు డిమాండ్ చేశారు. బుధవారం నాడు ఈ మేరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పొగాకు రైతుల ను ఆదుకోవాలని వారి దగ్గర ఉన్న పొగాకును కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేస్తూ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 800 ఎకరాల మేర పొగాకును సాగు చేశారని పొగాకు సాగుకు ముందు రైతులకు అనేక ఆశలు భ్రమలు ఆయా కంపెనీలు కల్పించి తీరా ఇప్పుడు మోసం చేస్తున్నాయని విమర్శించారు సాగుబడి సందర్భంగా మొక్కలు ఇతర ఖర్చులు కంపెనీ భరిస్తుందని అదేవిధంగా పంట వచ్చిన తర్వాత క్వింటాలకు 15 వేల రూపాయలు చెల్లించి కొనుగోలు చేస్తామని చెప్పి తీరా పంట



విరివిగా వచ్చిన తర్వాత ఐదు నుంచి ఎనిమిది వేల రూపాయలకు క్వాలిటీ లేదు పంటలో నాణ్యత తక్కువ ఉందని పేరుతో రైతాంగాన్ని మోసం చేస్తున్నారని పేర్కొన్నారు అదేవిధంగా దేవనకొండ పొట్లపాడు కుంకనూరు వెలమకూరు చిలిమి చలిమల కరివేముల తదితర గ్రామాల రైతుల దగ్గర ప్రస్తుతం పొగాకు పంట అమ్మకం కొరకు ఉందని కంపెనీలు మేము కొనుగోలు చేయలేమని చెప్పి చేతులెత్తేస్తూ రైతాంగాన్ని తీవ్ర మానసిక క్షోభకు గురి చేస్తున్నాయని వారు విమర్శించారు సాగుబడి సందర్భంగా ఒక మాట పంట వచ్చిన తర్వాత ఒక మాట చెప్పి రైతుల నుండి చాలా చౌకగా పొగాకును కొనుగోలు కొనుగోలు చేయాలన్న దుర్బుద్ధితో కంపెనీలు ఉన్నాయని వాటిపై క్రిమినల్ కేసులు పెట్టాలని వారు డిమాండ్ చేశారు మండలంలోని రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో రైతులకు న్యాయం చేకూరే విధంగా పంటలు కొనుగోలుకు సహకరించాలని ఈ మేరకు కంపెనీలతో మాట్లాడాలని రైతులకు అన్యాయం చేసే కంపెనీలపై క్రిమినల్ కేసులు పెట్టాలని వారు పోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాండు, రంగడు, సురేంద్ర, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## పది ఫలితాలలలో ఇంపల్స్ స్కూల్

# విద్యార్థుల విజయభేరి

**చౌడేపల్లి ఏప్రిల్ 23 సూర్య న్యూస్ :** పదవతరగతి ఫలితాల్లో స్థానిక సూర్యానగర్, పుంగనూరు నందు ఉన్న ఇంపల్సీ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చారు . ఇందువర్షిణి 590/600,అభిజ వర్ష 589/600 మరియు నాగ జష్మత 589/600 మార్కులు సాధించి మొదటి, ద్వితీయ మరియు తృతీయ స్థానాల్లో వరుసగా నిలిచారు. దానికి కారణం స్కూల్నందు పాటించే చక్కని ప్రణాళిక మరియు బోధన కారణమని ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఈరోజు స్కూల్ నందు ఉపర్సీ ను తల్లితండ్రుల సమక్షంలో పిల్లల్ని బోధనా సిబ్బంది మరియు ఉపాధ్యాయులు అభినందించారు. పిన్సిపాల్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఏప్రిల్ – మాసంలో విడుదలైన జే. ఈ.ఈ లో విద్యార్థులు 98 పర్సంటైల్ సాధించారని తెలిపారు. అదేవిధంగా ఈ సంవత్సరం విడుదలైన నవోదయ 2025 ఫలితాల్లో అర్బన్ ఓపెన్ క్యాటగిరి నుండి నలుగురు ఎంపికకావడం ఇక్కడి బోధన కు సంకేతం అని అన్నారు.



## 22 టెట్రా ప్యాకెట్ కర్ణాటక మద్యం స్వాధీనం

**రాయదుర్గం ఏప్రిల్ 23 సూర్య న్యూస్** డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్ అనంతపూర్ వారి ఆదేశాల మేరకు కర్ణాటక అక్రమ మద్యం పై దాడులు నిర్వహించగా గుమ్మగట్ట మండలం సిరిగేదొడ్డి లో అక్రమంగా కర్ణాటక మద్యం విక్రయిస్తున్న జయపాల్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని నుంచి మొత్తం 22 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడమైనది. రాయదుర్గం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎవరైనా కర్ణాటక మద్యం అమ్మిన, రవాణా చేసిన,కలిగి ఉన్న కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేయడమైనది. దాడులలో ఎస్సై లు పవన్ మరియు దామోదర్ సిబ్బంది హరి, సోము, లాలు, కవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



## ఉగ్రవాదులు నడిరోడ్లు ఉరితీయాలి

**: జనసేన పార్టీ నాయకులు**

**పామిడి ఏప్రిల్ 23 సూర్య న్యూస్** ఉగ్రవాద దాడిలో మృతులకు జనసేన ఆధ్వర్యంలో మూడు రోజులపాటు సంతాప దినాల ప్రకటించాలని జనసేన పార్టీ కార్యాలయం నుండి సమాచారం అందడంతో అందులో భాగంగానే పట్టణంలో ఉన్నటువంటి జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ చేశారు అనంతరం జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ దుశ్చర్యను ఖండించి, మృతులకు సంతాపం తెలియచేశారు. ఎందుకంటే ఇలాంటి వారిని ఉరి తీయాలి ఎందుకంటే ఏకంగా ఎన్కౌంటర్ చేయడం చాలా బాధాకరమైన విషయం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శరత్, మండల ప్రధాన కార్యదర్శి షేక్షావలి, మండల కార్యదర్శి లాల్ స్వామి, వేణుగోపాల్, జనసేన పార్టీ నాయకులు వడ్డే రాము, అనిల్ కొట్టాల సూర్య, సిద్దయ్య, ఖాజావలి, వడ్డే రామాంజి, బిజెపి నాయకురాలు లక్ష్మీదేవి, లక్ష్మణ్, కుమారు, పురుషోత్తం, శివ, అభిరామ్ మరియు కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కడపకు చెందిన కే.స కీర్తి రెడ్డి సివిల్స్-2024లో 316 ర్యాంక్


**కడప ఏప్రిల్ 23 సూర్య న్యూస్:** కడప నగరానికి చెందిన కర్ణపు చెలమారెడ్డి, శ్రీ కృష్ణా దంపతుల ప్రధమ కుమార్తె కె. శ్రీనివాస కీర్తి రెడ్డి సివిల్ సర్వీసెస్- 2024 తుది ఫలితాలలో 316 ర్యాంక్ సాధించింది. ఆమె బిట్స్ పిలాని లో ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసుకుంది. అంతకు ముందు కడపలో పదో తరగతి వరకు చదువుకుంది. వారి తల్లి కడప ఎల్ఐసి బ్రాంచ్ లో ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తుండగా, తండ్రి ఎల్ఐసి, ఉద్యోగిగా 2024 లో పదవీవిరమణ పొందారు. కీర్తి రెడ్డి సాధించిన ఈ విజయం పట్ల ఎల్ఐసి,కడప, విజయవాడ ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు. వివాహం అయి 3 సంవత్సరాలు గడచినా ఆమె సాధించిన ఈ విజయం తోటి మహిళలకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది.పట్టుదల, క్రమశిక్షణ. ఆత్మవిశ్వాసం ఉంటే ఎంత పెద్ద లక్ష్యమైనా చేరుకోవచ్చునని ఆమె విజయం మనకు తెలుపుతుంది.



## జిల్లా స్థాయిలో టాప్ ర్యాంకులు సాధించిన

# యాడికి వాగ్దేవి హై స్కూల్

**యాడికి ఏప్రిల్ 23 సూర్య న్యూస్:** మండల కేంద్రమైన అటువంటి వాగ్దేవి ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాలలో తాలూకా స్థాయిలోనే 594 మార్కులతో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుని చరిత్రలోనే మా రికార్డును మేమే బద్దలు కొట్టి తిరగరాసిన మా పాఠశాల వాగ్దేవి. ఇందులో భాగంగా రెండవ స్థానాన్ని %జ%. లిఖిత 592 మార్కులతోను, మూడవ స్థానాన్ని వై .హరిని 591 మార్కులతోను ఈ విధంగా ఒకటి నుంచి పది స్థానాలను కైవసం చేసుకొని విజయం పరంపరను కొనసాగించిన మా వాగ్దేవి పాఠశాల. ఇంత చక్కటి విజయాన్ని అందించినందుకు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేసిన పాఠశాల కరస్పాండెంట్ ఆర్. శివ ప్రసాద్ రెడ్డి గారు తెలిపారు. అదేవిధంగా వాగ్దేవి హై స్కూల్ లో 10వ తరగతి ఫలితాల్లో యాడికి మండల చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 48 మందికి 500 మార్కుల పైబడి పాటు మండల స్థాయిలోనే కాకుండా తాలూకా స్థాయిలో తలమానికంగా నిలబడిన మా విద్యాసంస్థ వాగ్దేవి ఉన్నత పాఠశాల పాఠశాల సగటు ఉత్తీర్ణత శాతం 98% ఈ విజయం మా విద్యార్థుల యొక్క అంకితభావానికి ఉపాధ్యాయుల నిరంతర కృషికి పట్టుదలకు నిదర్శనం.




# మండలలో ఎస్.ఎస్.సి. మార్చి 2025 ఫలితాలు

**అంబేద్కర్ కోనసీమ/ఆత్రేయపురం ఏప్రిల్ 25 సూర్య న్యూస్:** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు బాలురు 264, బాలికలు 301 మొత్తం 565 మంది విద్యార్థులు హాజరుకాగా, 224 బాలురు, 279 బాలికలు కలిపి 503 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 89 శాతం సాధించారని మండల విద్యాశాఖాధికారులు వర ప్రసాద్, పాచ్చ సాహెబ్ అన్నారు. ఈ సందర్భంగా వారు వివరాలు వెల్లడించారు. మండల ప్రధమ స్థానం 581,600 మార్కులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ర్యాలీ విద్యార్థి 'రావి మౌనిక',తండ్రి వర ప్రసాద్, సాధించారని, అదే పాఠశాలకు చెందిన పెండెం లలిత నాగేశ్వరీ,తండ్రి శ్రీ సూర్య చంద్ర సత్యనారాయణ, 577 మార్కులతో ద్వితీయ స్థానం,రాగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వాడపల్లికి చెందిన సోమి జ్ఞాన సత్య శ్రీ,తండ్రి శ్రీనివాస్,575 మార్కులతో మండల త్రుతీయ స్థానం సాధించారని, తెలిపారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంకంపాలెం ఇద్దరు విద్యార్థినులు గుబ్బల కావ్య సాయి జానకి,తండ్రి శ్యామలారావు, సింగడాల రామ సంజన,తండ్రి ఏడుకొండలు, 573 మార్కులతో మండలంలో తదుపరి స్థానాల్లో నిలిచారని వారన్నారు. వీరు కాకుండ, మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులలో 600 మార్కులకు 550 కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు 11 మంది ఉన్నారని వారన్నారు. మండలంలో ఎస్.ఎస్.సి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అందరు విద్యార్థులను, మండల పరిషత్ అధ్యక్షురాలు కుండా అన్నపూర్ణ, జెడ్.పి.టి.సి సభ్యులు బోనం సాయిబాబా, మండలఅభివృద్ధిఅధికారిబి.కె.ఎస్.ఎస్.వి.రామన్, మండల తహసీల్దార్ టి. రాజేశ్వర రావు, మండల నాయకులు, సర్పంచులు తదితరులు ప్రశంసించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను, వారి ఉత్తీర్ణతకు కృషిచేసిన ప్రధానోపాద్యాయులను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అబినందించారు.




## ఆదోని లో తాజ్ అరేబియన్ హెూటల్పై

# ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీ

**వంట గది లో పరిశుభ్రతపై ఆగ్రహం**

**టేస్టింగ్ సాల్ట్, ఫుడ్ కలర్ లభ్యం..శాంపులుస్ సేకరణ**

**కస్టమర్ మహబూబ్ భాష నుండి పిర్యాదు స్వీకరణ**

**ఎమ్మిగనూరు ఏప్రిల్ 23సూర్య న్యూస్ :** ఆదోని పట్టణంలోని ఆర్ట్స్ కళాశాల రోడ్డు లో ఉన్న తాజ్ అరేబియన్ దర్బార్ హెూటల్ పై కర్నూలు జిల్లా స్థాయి ఫుడ్ ఇన్స్పెక్టర్ రాజ్ గోపాల్ దాడి చేశారు.బుధవారం ఆదోని లో తాజ్ అరేబియన్ మండి హౌస్ హెూటల్ లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మిగనూరు కు చెందిన మహబూబ్ భాష,సర్దార్ బాషా,మౌనేశ్ ఆచారి గతంలో హెూటల్ కు భోజనం చేయడానికి వెళ్లారు.ఆర్డర్ తీసుకొచ్చాక చికెన్ పీస్ కు దుర్వాసన వచ్చాయని మహబూబ్ భాష ఫుడ్ ఇన్స్పెక్టర్ కు పిర్యాదు చేశాడు. దీంతో ఫుడ్ ఇన్స్పెక్టర్ రాజ్ గోపాల్ తనిఖీ చేపట్టారు.టేస్టింగ్ సాల్ట్, ఫుడ్ కలర్ లభ్యం అయింది. అలాగే ఫ్రిడ్జ్ లోపల పరిశుభ్రత లేకుండా ఎర్రటి నీరు నిల్వ ఉంటూ దుర్వాసన వచ్చింది. కాల్చిన నూనె పూర్తిగా నల్లగా కనిపించింది. వంట గది గోడల అపరిశుభ్రత గా కనిపించింది. అలాగే వంట సామాన్లు శుభ్రం చేసే స్థలం మురికి కుపంగా కనిపించింది. దీంతో ఇవి వాడితే ప్రజల ఆరోగ్యాలు పాడు కావా అని ప్రశ్నించారు. అనంతరం చికెన్, బిర్యాని రైస్ ను సేకరించి ప్రత్యేక బాక్షులలో సీజ్ చేశారు. హెూటల్ యజమాని తో పాటు కస్టమర్ తో కూడా సంతకాలు తీసుకున్నారు. ఇది ఇలా ఉండగా హెూటల్ పై పిర్యాదు చేసిన కస్టమర్ మహబూబ్ భాష తో అతని మిత్రులు పై హెూటల్ నిర్వాహకులు దురుసుగా ప్రవర్తించి దౌర్జన్యంగా దాడి చేసే విధంగా వ్యవహరించారు.



## బెట్టింగ్ అనేది ఓ విష వలయం లాంటిది

**బెట్టింగ్ ముసుగులో పడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దు...రెండవ పట్టణ సీఐ ఎపి.మస్తాన్**

**గుంతకల్లు ఏప్రిల్ 23 సూర్య న్యూస్ :** బెట్టింగ్ ఓ విష వలయం బెట్టింగ్ ముసుగులో పడి యువత జీవితాలు నాశనం చేసుకోవద్దని,యువత ఆన్లైన్ బెట్టింగ్,క్రికెట్ బెట్టింగ్,మట్కా,గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు యువత బానిసై ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, యువత చెడు అలవాట్లకు దూరమైతే మంచి భవిష్యత్తు ఉంటుందని రెండవ పట్టణ సీఐ ఎపి.మస్తాన్ అన్నారు. జిల్లా ఎస్పీ పి జగదీశ్,గుంతకల్లు డిఎస్పి శ్రీనివాస్, ఆదేశాల మేరకు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యువత ఎక్కువగా ఆన్లైన్ బెట్టింగ్ లకు పాల్పడుతూ ఈజీగా డబ్బులు వస్తాయనే అశతో లక్షల రూపాయలను బెట్టింగ్ లో పోగొట్టుకోంటున్నారు.అలాంటి పరిస్థితి మన గుంతకల్లు పట్టణం లో రాకూడదని దీనికి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై ఉండాలన్నారు.అలాగే సిటీ కల్చర్ లో గంజాయి కు యువత ఎక్కువగా బానిసై అనేక వ్యాధులకు గురిఅవుతూ ప్రాణాలను తీసుకుంటున్నారు.అలాంటి సంఘటన అనేకచోట్ల అలాంటి సంఘటనలు జరగకుండా ఉండటానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ముఖ్యంగా తల్లితండ్రులు వారి పిల్లలు స్మార్ట్ మొబైల్ ద్వారా ఏమేమి చేస్తున్నారో వారిపై నిఘా ఉంచి ఇలా బెట్టింగ్ ఇతర గంజాయి వ్యసనానికి పాల్పడితే అలాంటి వారిపై పోలిసులకు పిర్యాదు చేస్తే వారికి కౌన్సింగ్ ఇచ్చి వారికి వాటి గురించి అవగాహన కల్పిస్తామన్నారు.నిన్నటి రోజున హిందూపురంలో ఇలా ఓ యువకుడు బెట్టింగ్ భూతానికి భలై పోయాడాని అలా ఎవ్వరూ కూడా తమ పిల్లలను కోల్పోవద్దని తెలిపారు.ఎవరైనా ఇలాంటి వాటికి బానిసలై ఉంటే వారి సమాచారం తెలిపితే వారికి కౌన్సిలింగ్ ఇస్తామన్నారు.అదే విదంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించిన వ్యక్తుల పైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాము అని హెచ్చరించారు.



## పది ఫలితాల్లో విద్యా కుసుమం సాయి ఆశ్రీత్


**హిందూపురం ఏప్రిల్ 23 సూర్య న్యూస్** స్థానిక లోని ఆర్యవైశ్య సంఘం నాయకులు కె. పి. శ్రీకాంత కుమారుడు సాయి ఆశ్రీత్ పదవితరగతి ఫలితాలలో మెరుపై మెరిసిన విద్యాకుసుమం. 600మార్కులకు 592మార్కులు సాధించి చదువు నేర్చుకొన్న పాఠశాల పేరు నిలిపాడు. అబ్బాయి ప్రతిభ కు వారి కుటుంబములోనే కాదు పాఠశాల ఉపాధ్యాయులలో ఆనందం వెల్లివిరిసింది. జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు జేపీకే రాంమోహన్ అభినందించారు. విద్యార్థి మార్కులను చూచి అసమాన ప్రతిభ చూచి పలువురు ప్రశంసలు జల్లు కురిపించారు.



## ప్రభుత్వ పాఠశాలలో...

## 10 తరగతి విద్యార్థులు సాధించిన ఉత్తీర్ణత

**అంబేద్కర్ కోనసీమ /ఆత్రేయపురం ఏప్రిల్ 23 సూర్య న్యూస్:** మండలం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు బాలురు 264, బాలికలు 301 మొత్తం 565 మంది విద్యార్థులు హాజరుకాగా, 224 బాలురు, 279 బాలికలు కలిపి 503 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 89 శాతం సాధించారని మండల విద్యా శాఖాధికారులు వర ప్రసాద్, పాచ్చ సాహెబ్ అన్నారు. ఈ సందర్భంగా వారు వివరాలు వెల్లడించారు. మండల ప్రధమ స్థానం 581,600 మార్కులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ర్యాలీ విద్యార్థి 'రావి మౌనిక',తండ్రి వర ప్రసాద్, సాధించారని, అదే పాఠశాలకు చెందిన పెండెం లలిత నాగేశ్వరీ,తండ్రి శ్రీ సూర్య చంద్ర సత్యనారాయణ, 577 మార్కులతో ద్వితీయ స్థానం,రాగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వాడపల్లికి చెందిన సోమి జ్ఞాన సత్య శ్రీ,తండ్రి శ్రీనివాస్,575 మార్కులతో మండల త్రుతీయ స్థానం సాధించారని, తెలిపారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంకంపాలెం ఇద్దరు విద్యార్థినులు గుబ్బల కావ్య సాయి జానకి,తండ్రి శ్యామలారావు, సింగడాల రామ సంజన,తండ్రి ఏడుకొండలు, 573 మార్కులతో మండలంలో తదుపరి స్థానాల్లో నిలిచారని వారన్నారు. వీరు కాకుండ, మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులలో 600 మార్కులకు 550 కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు 11 మంది ఉన్నారని వారన్నారు. మండలంలో ఎస్.ఎస్.సి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అందరు విద్యార్థులను, మండల పరిషత్ అధ్యక్షురాలు కుండా అన్నపూర్ణ, జెడ్.పి.టి.సి సభ్యులు బోనం సాయిబాబా, మండల ఎంపీడీవో వి.రామన్, మండల తహసిల్దార్ టి. రాజేశ్వర రావు, మండల నాయకులు, సర్పంచులు తదితరులు ప్రశంసించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను, వారి ఉత్తీర్ణతకు కృషిచేసిన ప్రధానోపాద్యాయులను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అబినందించారు.




## పదవతరగతిలో చౌడేపల్లిలో 64శాతం ఉత్తీర్ణత

**చౌడేపల్లి ఏప్రిల్ 23 సూర్య న్యూస్ :** మండలం లో గల పది ఉన్నత పాఠశాలలకు గాను 522మంది పరీక్షకు హాజరుకాగా అందులో 339 మంది ఉత్తీర్ణులైనారనట్లు మండల విద్యాశాఖ అధికారి కేశవ రెడ్డి తెల్పారు. మండలం లో ఎ. కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన లిఖిత 580 మార్కులతో ప్రథమస్థానం లో నిలచింది, అలాగే చౌడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన భవ్యశ్రీ 579 మార్కులతో ద్వితియ స్థానం, పుదిపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన జెశ్విత, మనోజ్ లు 577 మార్కులతో తృతీయ స్థానం లో నిలచినట్లు ఆయన తెలిపారు.



# పదో తరగతిలో ప్రభుత్వ బడులుదే హావా

**ఎర్రవారిపాలెంలో కోటకాడపల్లికి మూడే సేవిత 591,మోడల్ స్కూల్ లో జ్ఞానేశ్వర్ 587, ఉదయశ్రీ 582 మార్కులుతో టాపర్లు గా నిలిచిన వైనం**

**చిన్నగొట్టిగల్లు మండలంలో భాకారాపేట శ్రీ సాయిరాం విద్యార్ధి సంతోష్ కుమార్ రెడ్డి 581,**

**చిన్నగొట్టిగల్లుకు జాహ్నవి 578, భాకారాపేట గీతాంజలి స్కూల్ రెడ్డి చంద్రిక 575 మార్కులతో టాపర్లుగా నిలిచిన వైనం.**

**-500 మార్కులకు పైగా సాధించిన 12 మంది ...విద్యార్థులతో మండలంలోనే భాకరాపేట గీతాంజలి హై స్కూల్ బెస్ట్ గా నిలిచిన వైనం.**

**చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 23 సూర్య న్యూస్:** 2024-25 విద్యా సంవత్సరం ఏప్రిల్ 23 వ తేది బుధవారం వెలువడిన పదో తరగతి పరీక్షా ఫలితాలల్లో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులు తమ హావను కొనసాగించాయి. ఎర్ర వారి పాలెంమండలంలో కోటకాడపల్లికి ప్రభుత్వ పాఠశాలకు చెందిన మూడే సేవిత 591 మార్కులతో మండలంతో పాటు జిల్లాలోనే ఫస్ట్ ర్యాంక్ ను సాధించింది. బుట్టవానికుంట తాండ కు చెందిన దొరస్వామి నాయక్ కుమార్తె అయిన మూడే సేవిత కు పాఠశాల యాజమాన్యం తమ అభినందనలు తెలిపారు. అలాగే మోడల్ స్కూల్ కు చెందిన జ్ఞానేశ్వర్ 587( సెకండ్ ర్యాంక్ ), ఉదయశ్రీ 582( థర్డ్ ర్యాంక్ )మార్కులతో టాపర్లుగా నిలిచారు. చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేట శ్రీ సాయిరాం విద్యార్థి సంతోష్ కుమార్ రెడ్డి 581 మార్కులతో( ఫస్ట్ ర్యాంక్ ), చిన్నగొట్టిగల్లు జడ్పీహెచ్ఎస్ కు చెందిన జాహ్నవి 578 తో (సెకండ్ ర్యాంక్) భాకరాపేట గీతాంజలి స్కూల్ రెడ్డి చంద్రిక 575 తో





( థర్డ్ ర్యాంకు) మార్కులను సాధించారు. అయితే 500 ల మార్కులకు పైగా సాధించిన 12 మంది విద్యార్థులుతో భాకరాపేట గీతాంజలి హై స్కూల్ చిన్నగొట్టిగల్లు మండలంలోనే బెస్ట్ స్కూల్ గా నిలిచింది. వీరిలో, మండలంలో థర్డ్ ర్యాంక్ సాధించిన రెడ్డి చంద్రిక (575) రిత్విక శ్రీ సాయి (564 )యోగిశ్వర్ (552 )రిహాన్ (551) సుశ్రత్ (549) కావ్య (546 )లాస్య( 541) జితేంద్ర (540) సోనీ (521) పల్లవి (520) హర్షిని (514) నిఖిత (502) మార్కులను సాధించిన విద్యార్థులతో చిన్నగొట్టిగల్లు మండలంలోనే భాకరాపేట గీతాంజలి హై స్కూల్ బెస్ట్ స్కూల్ గా నిలిచింది.కరస్పాండెంట్ గిరి కుమార్ రెడ్డి మాట్లాడుతూ పదో తరగతి పరీక్షా ఫలితాలలో 100% ఉత్తిర్ణులైన విద్యార్థులను అభినందిస్తూ ఈ లక్ష్య సాధనకు కృషి చేసిన పాఠశాల యాజమాన్యానికి ఆయన తన ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు.

సూర్య
గురువారం 24 ఏప్రిల్, 2025

## కళ్యాణదుర్గం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో
# అవినీతి ఉద్యోగస్తులపై చర్యలు తీసుకోవాలి

**ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ నారాయణస్వామి ఆస్తులపై ఏసీబీ విచారణ జరిపించాలి**

**కళ్యాణదుర్గం ఏప్రిల్ 23 సూర్య న్యూస్:** ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తూ అడ్డదారుల్లో విచ్చలవిడిగా డబ్బు సంపాదిస్తున్నటువంటి కళ్యాణ్ దుర్గం సబ్ రిజిస్టర్ కార్యాలయం



ఉద్యోగస్తులపై చర్యలు తీసుకోవాలని శివ శంకర్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులుజి. వి. ఎస్. ఎస్. (గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం) డిమాండ్ చేశారు బుధవారం కళ్యాణదుర్గంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కార్యాలయంలోని అవినీతికి అడ్డుకట్ట వేయడం ఎవరి వల్ల కావడం లేదని గతంలో పనిచేసిన సబ్ రిజిస్టర్ కూడా అక్రమ లేఔట్లు, ప్రభుత్వ భూముల రిజిస్ట్రేషన్ల విషయంలో భార్య అవినీతికి పాల్పడి సస్పెండ్ అయిన విషయం మర్చిపోకముందే ప్రస్తుతం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పనిచేస్తున్నటువంటి ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ నారాయణస్వామి కొంతమంది డాక్యుమెంట్ రైటర్లను తన ఏజెంట్లుగా పెట్టుకొని వారి ద్వారా భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారని మొన్న జరిగినటువంటి సంఘటనలు గమనిస్తుంటే అన్ని తెలుస్తున్నాయి నిన్నటికి నిన్న సురేష్ బాబు అనే వ్యక్తి వద్ద నుండి చలానా కు కట్టాల్సిన డబ్బు కంటే అధికంగా డబ్బులు కట్టించుకుని ఆయనకు తీవ్ర నష్టం కలిగించడం జరిగింది ఇటువంటి సంఘటనలు చాలా ఉన్నాయి కాబట్టి వీటి అన్నిటి పైన పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని లేనిపక్షంలో ప్రజాసంఘాలు అన్నిటితో కలిపి పెద్ద ఎత్తున అందాల కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంక్షేమసంఘం నాయకులు ప్రసాద్‌నాయక్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు

## భూ సమస్యలను...
# పరిష్కరించండి

**ఎమ్మార్వోకు వినతి పత్రం జేఏసీ చెలిమప్ప**

**బెలుగుప్ప ఏప్రిల్ 23 సూర్య న్యూస్:** బెలుగుప్ప మండల వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను వెంటనే పరిష్కార మార్గం చూపి న్యాయం చేయాలని ఎమ్మార్వో గారికి



ఎస్సీ ఎస్టీ జేఏసీ కమిటీ ద్వారా వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఇందులో భాగంగా రెవిన్యూ సమస్య ల కు మూల కారకులు రెవెన్యూ అధికారులే కారణమని సంవత్సరాలపాటు నెలల పాటు రెవెన్యూ అధికారుల చుట్టూ కోర్టు చుట్టూ తిరిగిన న్యాయం జరగడంలేదని భవిష్యత్తులో ఇలాంటివి పూనావృతం కాకుండా చూడాలని ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఇక్కడే న్యాయం జరిగితే ఉన్నత అధికారుల దృష్టికి ఎందుకు వెళతారని ఫిర్యాదులో పేర్కొనడం జరిగింది. సమస్యల పరిష్కారం అయ్యేవరకు పోరాటాలు చేస్తామని ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జేఏసీ తాలూకా అధ్యక్షులు చెలిమప్ప జిల్లా జేఏసీ నాయకులు దొన తిమ్మప్ప యలవలవంక తిమ్మప్ప నారాయణ కొండాపురం చనమల్లి తదితరులులి పాల్గొన్నారు

## పార్టీ మనకు ఎంతో ఇచ్చింది..
# మనం పార్టీ కోసం పని చేయాలి

**సభ్యత్వ కార్డుల పంపిణీలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉన్నాం**
**కేఎస్ఎస్ లో కూడా అదే విధంగా పని చేయాలి**
**పార్టీ క్యాడర్ కు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన**
**ప్రభుత్వానికి-ప్రజలకు వారధిగా పని చేయాలన్న సునీత**

**రాప్తాడు ఏప్రిల్ 23 సూర్య న్యూస్:** తెలుగుదేశం పార్టీ మనకు ఎంతో గౌరవాన్ని, ఎన్నో పదవుల్ని ఇచ్చిందని.. మనం కూడా పార్టీకోసం అదే విధంగా పని చేయాలని రాప్తాడు



ఎమ్మెల్యే పరిటాల సునీత క్యాడర్ కు దిశానిర్దేశ్యం చేశారు. అనంత పురంలోని తన క్యాంప్ కార్యాల యంలో పార్టీ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. ఆరు మండలాల టీడీపీ నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. టీడీపీ సభ్యత్వం కార్డుల పంపిణీలో రాప్తాడు నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందని.. ఇది మీ కృషి వలనే సాధ్యమైందన్నారు. 83వేల 5వందల మందికి సభ్యత్వం తీసుకోగా.. వారిలో 75వేల మందికి పైగా సభ్యత్వం కార్డులు రాగా నిన్నటివరకు సుమారు 40వేలకు పైగా కార్డులు పంపిణీ చేసినట్టు తెలిపారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి నియోజ కవర్గంలో కుటుంబ సాధికార సారథుల (కేఎస్ఎస్) నియామకం చేయాల్సి ఉందన్నారు. ఈప్రక్రియ ఇప్పటికే పూర్తి కావాల్సి ఉన్నా.. కొన్ని చోట్ల నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. నియోజకవర్గంలో మొత్తం 4వేల 2వందల 84 మంది కుటుంబ సాధికార సారథులను నియమించాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 3వేల 822మందిని నియమించారన్నారు. మిగిలిన వారిని మరో నాలుగైదు రోజుల్లో నియమించాలన్నారు. మరోవైపు కో- కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిల నియామకం కూడా చేయాల్సి ఉందన్నారు. దీనిపై కూడా త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు. ఓటర్ జాబితాలో చేర్పులు మార్పులపై కూడా దృష్టి సారించాలని సూచించారు. కొన్ని చోట్ల పార్టీ విషయాల్లో నిర్లక్ష్యంగా ఉన్న వారిపై ఎమ్మెల్యే సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కోసం మనమం తా కష్టపడి పని చేయాలని.. ఎక్కడా నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. అధిష్టానం మనపై ఏ బాధ్యత ఉంచినా.. అది మనం పూర్తి చేయాలన్నారు. మరోవైపు మీ ప్రాంతంలో ప్రజల సమస్యలు తెలుసుకుని.. వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. మనం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉండాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు...

## పదవ తరగతి పరీక్షలలో సత్తా చాటిన ఆలూరు బాలికల
# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని

**585 మార్కులతో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్న బి.కావ్య**
**రెండవ స్థానంలో 577 మార్కులతో ఆలూరు జిహెచ్ఎస్-1 పాఠశాల విద్యార్థి శ్రీకాంత్**
**మూడవ స్థానంలో 575 మార్కులతో ఆలూరు సెయింట్ జాన్స్ పాఠశాల విద్యార్థి కే సతీష్ కుమార్**
**ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందించిన ఎంఈఓ కోమలాదేవి, ఆయా పాఠశాలల పాఠశాల హెచ్.ఎం లు,ఉపాధ్యాయులు**

**ఆలూరు (రూరల్)ఏప్రిల్ 23 సూర్య న్యూస్:** ఆలూరు మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాల నందు బుధవారం వెలువడిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నందు 585 మార్కులతో పాఠశాల విద్యార్థిని బి కావ్య మొదటి స్థానాన్ని సాధించడమే కాక మండల టాపరుగా నిలిచిందని ఎంఈఓ కోమలాదేవి, పాఠశాల హెచ్ఎంలు తెలిపారు. మండలంలోని అరికెర గురుకుల పాఠశాల నందు 564 మార్కులతో ఎస్ రోహిత్, ప్రగతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 512 మార్కులతో తాళ్లూరు సాయి కీర్తన, సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు 575 మార్కులతో కె సతీష్ కుమార్, ఏపీ బాలికల గిరిజన పాఠశాల నందు 564 మార్కులతో పిల్లికండ్ల అంజలి, ఆలూరు కేజీబీవీ నందు 532 మార్కులతో భువనేశ్వరి, ఆలూరు ఏపీ మోడల్ స్కూల్ నందు 549 మార్కులతో ఏం ప్రవల్లిక, హత్తిబెళగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 470 మార్కులతో బి మానస, ఆలూరు బాలికల ఆశ్రమ పాఠశాల నందు 517 మార్కులతో కే రాజు, కమ్మరిచేడు జడ్పీహెచ్ఎస్ నందు 526 మార్కులతో బెస్త నాగరాజు, పెద్దహొత్తూరు జెడ్పిహెచ్ఎస్ నందు 510 మార్కులతో కురువ హైమావతి, మొలగవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 534 మార్కులతో కురువ విష్ణు, ఆలూరు అర్బన్ జడ్పిహెచ్ఎస్ నందు 380 మార్కులతో షేక్ మొహమ్మద్ ముజమిల్, జిహెచ్ఎస్-2 ఆలూరు పాఠశాల నందు 468 మార్కులతో, జి హెచ్ ఎస్-1 ఆలూరు పాఠశాల నందు 577 మార్కులతో శ్రీకాంత్, అరికెర జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు 526 మార్కులతో బొగ్గుల వీరాంజనేయులు, మరియు హులేబీడు జి హెచ్ ఎస్ పాఠశాల నందు 558 మార్కులతో ప్రవీణ్ కుమార్ లు ఆయా పాఠశాలల పరంగా మొదటి స్థానంలో నిలిచారని వారందరికీ ఎంఈఓ కోమలాదేవి మరియు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



**పదవ తరగతి నందు ఉత్తీర్ణత సాధించిన నియోజకవర్గ విద్యార్థులకు అభినందనలు - ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్...** ఆలూరు నియోజకవర్గం లోని 6 మండలాలలో బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రతిభగల విద్యార్థులతో పాటు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ వారి భవిష్యత్తుకు పదవ తరగతి పునాది లాంటిదని ఇందులో ఉత్తీర్ణత సాధించిన వారందరికీ అభినందనలతో పాటు వారి తల్లిదండ్రులకు సైతం శుభాభివందనాలు తెలిపారు.

## కృష్ణావరంలో పోలవరం ఎడమ కాలువ పీకేజీ 3 పనులు పరిశీలించిన
## నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ


**కిర్లంపూడి ఏప్రిల్ 23 సూర్య న్యూస్:** కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామంలో జరుగుతున్న పోలవరం ఎడమ కాలువ పికేజీ 3 పనులను బుధవారం సాయంత్రం



జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడుతో కలిసి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు పరిశీలిం చారు. అనంతరం పనులు జరుగు తున్న తీరును ఇంజనీర్లు ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ఉదయం నుంచి ఏలేరు ఎడమ కాలవ పనులు పరిశీలిస్తున్నామని ఆరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక టార్గెట్ పెట్టారని 2025 జూన్ నాటికి పోలవరం ఎడవకాల ద్వారా రైతులకు నీళ్లు అందించాలని సంకల్పంతో పనులు వేగవంతం చేయడం జరిగిందని అందులో భాగంగా ఈరోజు ఇక్కడ కి రావడం జరిగిందన్నారు. సీనియర్ నాయకులు సీనియర్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తాళ్లూరు లిఫ్ట్ ద్వారా రైతులకు నీరు అందించేందుకు సిమెంట్ పైపులను ఉపయోగించే వారిని ఆ పైపులు పూర్తిగా పాడవడంతో 31 వేల ఎకరాల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే నెహ్రూ అనేకసార్లు విన్నవించుకున్నారని వాటిని కూడా తొందర్లో పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) పుష్కర చైర్మన్ అడబాల భాస్కరరావు సూరంపాలెం ప్రాజెక్టు చైర్మన్ ఉంగరాల రాము, ఏలేరు ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఉటా నాని బాబు అడపా భరత్, బో దిరెడ్ల సుబ్బారావు,జగ్గంపేట డిసి నీలం శ్రీను, కాట్రావులపల్లి డిసి కంటే రామారావు, అడబాల వెంకటేశ్వరరావు,మంగ రౌతు రాము, జాస్తి వసంత్, అడబాల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో శ్రీ చైతన్య విజయభేరి

**జగ్గంపేట ఏప్రిల్ 23 సూర్య న్యూస్:** పదవ తరగతి ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థిని సహస్ర శ్రీ అక్షయ 592, కొప్పుల హరి సాయి శ్రీరామ్ 592 మార్కులు సాధించి మండల ప్రథమ





స్థానం సాధించారు. పాఠశాల స్థాపించిన గత పది సంవత్సరాలుగా మండలంలో తిరుగులేని విజయాలు సాధిస్తూ ప్రతి ఏటా విజయభేరి మోగిస్తుందని ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ తెలిపారు. ఈ ఏడాది 170 విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయిగా 550 పైన 63 మంది , 500 పైబడి 106 మంది విద్యార్థులు మార్కులు సాధించినట్లు తెలిపారు. ప్రతి ఏటా నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి మన్ననలు పొందుతూ అన్నారు ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు నవీన్ కుమార్, మారిశెట్టి భద్రం పలువురు నాయకులు ఉపాధ్యాయులు అభినందించారు.

## జమ్మూ కాశ్మీర్ పహల్గాం ఉగ్రవాదుల దాడి
# హేయమైన చర్య

**దాడికి వ్యతిరేకంగా కొవ్వొత్తుల ర్యాలీ - అఖిలపక్షం**

**హొళగుంద ఏప్రిల్ 23 సూర్య న్యూస్:** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ నందు జరిగిన ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య అని అఖిలపక్షం జేఏసీ నాయకులు ఈ దాడిని




ఖండించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండు నందు పార్టీలకతీతంగా కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ నందు వక్తలు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లో జరిగిన దాడి అమానుషమైనదిగా దానిని ఖండిస్తూ అందులో సుమారుగా పదుల సంఖ్యలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతితో పాటు ఇలాంటి సంఘటనలు మునుముందు జరగరాదని, పుల్వామా దాడిని మరవకముందే ఇలాంటి దాడులు జరగటం అమానుషమని అన్నారు. అక్కడ జరిగిన దాడి కులమతాలకు అతీతంగా జరిగిందని కానీ కొంతమంది దీన్ని మతపరమైన విషయంగా మార్చి దాడులు జరిగేలా చేయటం తగదని సూచించారు. దాడిలో మృతి చెందిన వారి కుటుంబాలకు సంతాపాన్ని తెలియజేస్తూ ఇలాంటి దాడులు మరల జరగకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని వారు సూచించారు. భారతదేశం ఓ లౌకిక సామ్యవాద దేశమని ఇలాంటి దేశంలో మత విద్వేశాలు రెచ్చగొట్టి రాజకీయ రంగును పూలమటం పరిపాటిగా మారిందని, అయితే మనమందరం వివిధ వర్గాలకు మతాలకు చెందిన వారికన్నా ముందు మానవులమని మానవత్వాన్ని చాటాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని సామాజిక వర్గాల నాయకులు వివిధ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నేతలు డాక్టర్ తిప్పయ్య, సిహెచ్ శేషగిరి, మిక్కిలినేని శ్రీనివాసులు, దుర్గయ్య, దుర్గాప్రసాద్, తోక వెంకటేష్, షఫీఉల్లా,ఈసా, ఇమ్రాన్, హమీద్, అబ్దుల్ రహిమాన్ ,సుభాన్, ఖాదర్, మిస్మిన్ రఫీక్, ఆఫీస్, ముళ్ళ కండక్టర్ రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర ఓబన్న విగ్రహ ఏర్పాటుకు...
# భూమి పూజ చేసిన మంత్రి సవిత




**పెనుకొండ** పెనుకొండ పట్టణంలోని స్వాతంత్ర సమర యోధులు వడ్డెర ఓబన్న విగ్రహ ఏర్పాటుకు బుధవా రం గవర్నమెంట్ హస్పిటల్ ముం దర రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జోలి శాఖ మంత్రి సవిత భూమి పూజ చేశారు,ఈకార్యక్రమంలో సత్యసా యి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్డే అంజినప్ప, టౌన్ కన్వీనర్ శ్రీరాములు,వడ్డే శ్రీనివాసులు, రాంపురం సర్పంచ్ శ్రీనివాసులు,వడ్డెర కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

# ప్రభుత్వ భూములను కాపాడాలి

**బీఎస్పీ నేత కొండా కౌశిక్ డిమాండ్ ...జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం**

**చర్ల ఏప్రిల్ 23 సూర్య న్యూస్ :** మండల కేంద్రమైన చర్లలోని సాయిబాబా గుడి సమీపంలో గల సర్వేనెంబర్ 117లో గల ప్రభుత్వ భూమిని ఇటీవల కాలంలో కొందరు దుర్మార్గులు ఆక్రమించారని బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు కొండా కౌశిక్ ఆరోపిం చారు. బుధవారం స్థానిక రాహుల్ విజ్ఞాన్ భవన్ లో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం 2025 అవగాహన నదస్సుకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ కి నమస్యలను తెలియజేశారు. ఈ సందర్భంగా కొండా కౌశిక్ మాట్లాడుతూ.. మండల తహసీల్దార్ భూమిని సర్వే జరిపి ప్రభుత్వ భూమిగా గుర్తించి ఆ స్థలంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డును ఏర్పాటుచేస్తే ఆ బోర్డును ఆక్రమణదారులు దొంగతనంగా తొలగించారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్ల పర్యటనకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ కు మండలంలో నెలకొన్న పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. హెచ్చరిక బోర్డును తొలగించిన దుర్మార్గులపై వెంటనే రెవెన్యూ



అధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టకపోవడం కారణంగానే వారు దౌర్జన్యంగా అక్కడ నివాసం ఉంటున్నారని తెలిపారు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరి మానుకోవాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు స్వాధీనపరచుకున్న ఆయా ఇళ్లలో అక్రమ దారులు నివాసముండటం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. పూర్తి వ్యతిరేకంగా వ్యవహరిస్తూ రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును తొలగించి దౌర్జన్యంగా అక్కడే నివసిస్తున్న దుర్మార్గులపై చట్ట పరమైన చర్యల్ని తక్షణమే తీసుకొని వారిని అక్కడనుండి ఖాళీ చేసి ప్రభుత్వ భూములను కాపాడాలని ఆయన కలెక్టర్ ని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ భూమిలో రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును తొలిగించిన వారిపై రెవిన్యూ అధికారులు స్వాధీనపర్చుకున్న ఇళ్లలో నివాసం ఉంటున్న దుర్మార్గులపై చట్టపర చర్యలు చేపడతామని తెలిపారు.